వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం 20, జులై, 2023 16 పేజీలు

## బీఆర్ఎస్ ఇచ్చే మూడుపంటలు కావాలా.. కాంగ్రెస్ ఇచ్చే మూడుగంటల కరెంట్ కావాలా..



16లో.. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

# అప్పనంగా కాజేస్తున్న విలువైన స్థలాలు

- అర్థబలం అంగబలానికి తలొగ్గిన అధికార యంత్రాంగం
- కబ్జాలో ఆర్టీవో, రెవెన్యూ, కార్పోరేషన్ యంత్రాంగం చేతివాటం
- అధికారులు స్పందించేనా బాధితులకు న్యాయం జరిగేనా

వరంగల్ , ప్రభాతవార్త: వరంగల్ రోడ్డు రవాణ సంస్థ కార్యాలయానికి సంబంధించిన కోట్ల విలువ చేసే స్థలాలు కబ్జాలకు గురౌతున్నా సంబంధిత అధికారులు స్పందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కోట్ల రూపాయల విలువచేసే భూములు ముక్కలు ముక్కలుగా విడగొట్టి మాయం చేస్తున్నా ఆర్టీవో రెవెన్యూ కార్పోరేషన్ అధికారుల మౌనంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.




2 లో..

# ముందస్తు కార్యచరణ



2 లో..

- స్వయంగా పర్యవేక్షణ కలెక్టర్
- ముంపు ముప్పు నివారణకు ప్రత్యేక ప్రణాళిక
- వరద ప్రభావిత ప్రాంతల్లో విస్తృత పర్యటన
- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి
- ప్రాణ నష్టం, ఆస్థి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి
- వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
- అధికారులు సమ్వయంతో పని చేయాలి

ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త: ఏటూర్‌నాగారం మండలంలోని వరద ముంపు గ్రామాలలో ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఏఎస్పీ సంకీర్త్‌తో కలిసి వరద ముంపు ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముంపు ముప్పు లేకుండా ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని వరదముంపు ప్రాంతం అల్లంవారి ఘనపురం వద్దగల వాగు పొంగి పొర్లడంతో అల్లం వారి ఘన్‌పూర్, చల్పాక, వీరాపూర్, ఎలిశెట్టిపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

## భూమిని ఇచ్చాక స్వాగతిస్తున్నామని కేసులు ఎందుకు పెడుతున్నారు




2లో..

నేను ఎలాంటి ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డుపడలేదు ఎమ్మెల్యే కుమార్తె తుల్జా భవాని

## వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



16లో..

మహబూబాబాద్, ప్రభాతవార్త : జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరం ఉన్నచోట ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక

## రానున్న ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలి



కలెక్టర్ సిక్తా పట్నాయక్

16లో..

ప్రభాతవార్త-హన్మకొండ: జిల్లాలో రానున్న ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచడానికి అన్నీ చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే, నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన బూత్ స్థాయి

# ముందస్తు కార్యాచరణ

(మొదటి పేజీ తరువాయి..)

దీంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి స్వయంగా రంగంలోకి దిగి పర్యవేక్షించి రక్షణ చర్యలు చేపట్టారు. జంపన్నవాగు వద్ద పోలీస్ రిస్క్ టీమ్ సభ్యులను మరియు ఎండిఆర్ఎఫ్ బృంధాలతో పాటు రెండు బోట్లను ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని, ప్రాణ నష్టం, ఆస్థి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలిశెట్టి పల్లి గ్రామంలో నివశించే 150 మంది గ్రామస్థులను చల్వాక ఆశ్రమ పాఠశాలలో పునరావాస కేంద్రానికి తరలించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది మరియు సంబంధిత అదికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో రానున్న 48 గంటలు అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపినందున అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ అధికారులు గ్రామ పరిధిలో పురాతన శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, వివిధ ప్రాజెక్టుల కాలువలు, నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. వాగుల వంకల వద్ద మత్తడి పొంగి పొర్లే ప్రాంతాలను గుర్తించి అధికారులు 24 గంటలు పనిచేయాలని ఆదేశించారు. గ్రామాల్లోని లోతట్టు వంతెనల వద్ద నీటి ప్రవాహం అధిక మైనట్లయితే దార్లను మూసివేసి భారీకేడ్లు, సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం లకగకుండా విద్యుత్ పునరుద్దరణ చర్యలు వేగవంతంగా చేపట్టాలన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని లోతట్లు ప్రాంతాలను గుర్తించి అక్కడి ప్రజలను తరలించేందుకు సమీపంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చే సేందుక సిద్దంగా ఉండాలని సూచించారు. పరిస్థితి మెరగు పడే వరకు చెరువులు, వాగుల వద్ద చేపలు పట్టేందుకు, స్నానాలకు అనుమతించవద్దని ఆదేశించారు. మండల కేంద్రంలోని లోతట్టు ప్రాంతాలను జెడ్పిసీఈఓ ప్రసూనారాణి, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిడిఓ కుమార్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలను పరిశీలింలించి లోతట్టు ప్రాంతంలో నిలిచిన వర్షంనీటిని జేసీబీ సహాయంతో బయటకు పంపేందుకు సహాయ చర్యలు చేపట్టారు. గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రామన్నగూడెం పుష్కర ఘాట్‌వద్ద సాయంత్రానికి 13.070 మొదటి ప్రమాద హెచ్చరికకు చేరువలో ఉంది. 17.360 నమోదైతే 3వ ప్రమాద హెచ్చరిక

జారీ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వీరాస్వామి, సీఐ రాజు, ఎంపిటీసీ కోట నర్సింహులు, సర్పంచ్ చింతా సుమతి, తదితరులు పాల్గొన్నారు.







## ముంపు ప్రాంతాల ప్రజలకు పునరావాస కేంద్రాలను తరళించండి

### కంట్రోల్ రూమ్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన బల్దియా కమీషనర్

### గనరంలోని పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరళించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కుస్తున్న వర్షాల వల్ల కొత్త స్థాయి పరిస్థితులను తెలుసుకోవడానికి కమీషనర్ బుదవారం వరంగల్ నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించి సమర్ధవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌నగర్ 12 మోరీల ప్రాంతంలో గల మినీ అండర్ బ్రిడ్జి కీర్తి బార్ ఏరియా నాగేంద్రనగర్, మైసయ్యనగర్, 100 ఫీట్‌ల రోడ్ ఎంఎం నగర్ చాకలి ఐలమ్మనగర్, చిన్న వడ్డెపెల్లి కట్ట ప్రాంతాల్లో కమీషనర్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మినీ అండర్ బ్రిడ్జి ప్రాంతంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, రైల్వే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడిన కమీషనర్ బల్దియా ఇంజనీరింగ్, రైల్వే అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడిన కమీషనర్ బల్దియా ఇంజనీరింగ్ రైల్వే అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యను పరిష్కరించాలన్నారు. కీర్తి బార్ వద్ద నిర్మాణ పనులు కొసాగుతున్నందున పై నుండి వచ్చే నీటి ప్రవాహం కొనసాగేలా చూడాలని అందులో పేరుకుపోయే చెత్త, సీల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని సిఎంహెచ్‌వోను ఆదేశించారు. నాగేంద్రనగర్‌లో డ్రైనేజీలో నీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చూడాలని మైసయ్యనగర్‌లో సిల్ట్ తొలగింపు పనులు పరిశీలించిన కమీషనర్ ఈ ప్రాంతంలో రీటైనింగ్ వాల్ నిర్మించడం జరుగుతున్నందున కట్టవైపు నుండి వచ్చు నీటిని శివనగర్ డక్ట్ లోకి మళ్లించాలని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించే వారిని వెంటనే ఖాళీ చేయించాలని, దేశాయ్‌పేట, ఎస్ఆర్‌నగర్ ప్రాంతల నుండి వచ్చు నీటిని చిన్న వడ్డెపెల్లి చెరువులోకి పంపించాలని చాకలి ఐలమ్మ కాలనీ ప్రాంతంలో గల ప్రజలను పునరావాస కేంద్రాలను తరళించి తగు ఏర్పాట్లు చేయాలని కమీషనర్ అధికారులను ఆదేశించారు. అనంతరం బల్దియా కమీషనర్ భారీ వర్షాల నేపథ్యంలో బల్దియా ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫిర్యాదుల స్వీకరణ రిజిస్టర్‌ను కమీషర్‌ను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. కాల్స్ ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను రిజిష్టర్‌లో నమోదు చేయడమే కాకుండా ఎప్పటి కప్పుడు సమగ్ర సమాచారంతో కంప్యూటర్‌లో పొందుపరచాలని, వర్షాకాలం నేపథ్యంలో రోజు వారి ఫిర్యాదుల పూర్తి సమాచారాన్ని ఎప్పటికప్పుడు తనకు అందజేయాలని ఇంచార్జి అదను కమీషనర్‌కు సూచించారు. అంతేకాకుండా బల్దియా అధికారులు సిబ్బంది సమన్వయంతో ఎటువంటి పరిస్థితుల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రవీణ్, సురేష్‌జోషి, సిఎంహెచ్‌వో ఆ. రాజేష్, బయలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ ఓ. శంకర్, లింగం, ఎంహెచ్‌వో జ్ఞానేశ్వర్, ఈఈలు శ్రీనివాస్, సంజయ్‌కుమార్, ఏసిపిలు శ్రీనివాస్‌రెడ్డి, ఖలీల్, ఇంచార్జి అదనపు కమీషనర్ అనిసూర్, రషీద్, సూపరిండెంట్, ఆనంద్, ఐటి మేనేజర్ రమేష్ తదితరులు శానిటీ సుపర్‌వైజర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.







## అప్పనంగా కాజేస్తున్న విలువైన స్థలాలు



(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ ప్రజల అవసరాలకు ఉపయోగపడే ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురి అవుతుంటే చోద్యం చూస్తున్న అధికారులపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భాధితులు పిర్యాదు చేసినా పట్టించుకోని సంభందిత అధికారులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోధు చేయాలనే వాదనలు బలంగానే వినిపిస్తున్నాయి. సంబందిత ప్రభుత్వ అదికారులు తక్షణమే చోరవ తీసుకోకపోతే ఆర్టీవో స్థలం కుదించుకుపోయే ప్రమాదం ఉందని రానున్న రోజుల్లో కార్యాలయానకి వచ్చే వినియోగదారులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు.

### బిట్లు బిట్లుగా విక్రయాలు:

ఆర్‌టివో పరిధిలోని స్థలాలు 1995లోనే నివాస గృహాలుగా సంభందిత రెవెన్యూ శాఖ స్పష్టం చేసి రికార్డులను జారీచేసింది. అయినా ఆర్టీవో స్థలానాకి సంభందం లేని సర్వేనంబర్ 137 బై ఎ తో ధస్తావేజు నంబర్ 4388తో 2005లో 35గుంటల స్దలం రిజిస్ట్రేషన్ చేసుకుని విక్రయాలు జరగడం ప్రశ్నార్ధంకంగా మారింది. గుంటల స్థలం కన్వర్షన్ కాలేదు 137బై ఎ లో అక్కడ 35 గుంటల స్థలం లేదు అయినా అక్కడ 2015లో ధస్తావేజు నంబర్ 11268 తో64 గజాలు 2017లో ధస్తావేజు నంబర్ 8027తో 600 గజాల స్థలంను ఇద్దరు వ్యక్తుల మీద పేరుమార్చి బిట్లు బిట్లుగా విక్రయాలు చేయడం ఒక ఎత్తు అయితే కొనుగోలు చేసిన 600వందల గజాల స్థలంలో 15 ఫీట్ల రోడ్డు తీసి 2020లో ధస్తావేజు నంబర్ 3035తో 173 గజాలు, 3036తో 112 గజాలు, 3037తో 112 గజాలు, తాజాగా 2023లో ధస్తావేజు నంబర్ 1983తో 80 గజాల స్థలం రిజిస్ట్రేషన్ కావడం జరిగింది. కొనుగోలు చేసిన 600 వందల గజాల స్థలాన్ని సమారు 850 గజాల స్థలంగా భూకబ్జాదారులు విక్రయించగా దానిని రిజిస్ట్రేషన్ శాఖ రిజిస్ట్రేషన్ చేయడంతో రిజిస్ట్రేషన్ అధికారుల మాయాజాలం స్పష్టం కనిపిస్తుంది.

### సామాన్యుల పరిస్థితేంటి:

ఆర్టీవో స్థలం విషయంలో కబ్జాదారులు నకిలీ ధస్తావేజులతో అక్రమ విక్రయాలు చేయగా అభం శుభం తెలియని సామాన్య ప్రజలు కూడబెట్టుకునో అప్పులు చేసో కోనుగోలు చేసిన ఫ్లాట్లు నిర్మించుకున్న ఇండ్లు సంభందం లేని ధస్తావేజులతో విక్రయంచినట్లు తెలవడంతో గుండెలు పగిలిపోతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అక్రమాల స్థలాలు అని నిరూపన అయితే తమరి భవిష్యత్తు అంధాకారంగా ఉండబోతోందని ఎవరిని భాధ్యులను చేయాలో అర్ధంకావడం లేదని భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ప్రభుత్వ అదికారుల చేతి వాటమో నిర్లక్ష్యమో తమలాంటి నిరుపేదలు సామన్య ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంభందిత ఆర్‌టివో రెవెన్యూ కార్పోరేషన్ అధికారులు మౌనం వీడి జరిగిన కబ్జాపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు బాధితులు కోరుతున్నారు.

## భూమిని ఇచ్చాక స్వాగతిస్తున్నామని కేసులు ఎందుకు పెడుతున్నారు..!

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

కబ్జాపెట్టింది తాను ఇచ్చిందినేను అని, బిడ్డమీద కేసులు పెట్టి ఇలా చేయడం సరికాదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కుమార్తె తుల్జాభవాని అన్నారు. తుల్జాభవాని ఆమె భర్త రాహుల్‌రెడ్డితో కలిసి బుధవారం జనగామ పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తనకుమార్తె, మరికొందరు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు, తన వ్యక్తిగత విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఇటీవల హైకోర్టులో వారిపై కేసు దాఖలు చేయడంతో హైకోర్టు నేరుగా జనగామ పోలీసులను విచారణ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిపారు. కాగా, తుల్జాభవాని అనుచరుడైన శివరామకృష్ణను విచారణ నిమిత్తం హాజరుకావాలని పోలీసులు కోరగా తుల్జాభవాని, ఆమె భర్త రాహుల్ రెడ్డి మొదట జనగామ డీసీపీ కార్యాలయానికి వెళ్లగా తాము ఏమీ పిలవలేదని, శివరామకృష్ణను మాత్రమే విచారణ నిమిత్తం రావాల్సిందిగా తెలిపామని డీసీపీ సీతారాం తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే పకుమార్తె తుల్జాభవాని విలేకరులతో మాట్లాడుతూ తాను చేర్యాల భూమిని మున్సిపాలిటికి రాసిస్తానని ఇచ్చాక స్వాగతిస్తున్నా అని చెప్పిన తన తండ్రి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇప్పుడు ఎందుకు తమపై కేసులు పెడుతున్నాడని ప్రశ్నించారు. చేర్యాల భూమిని కబ్జా చేశానని ఆయనే ఒప్పుకున్నప్పుడు మరి రాజీనామా చేయడానికి ఏమిటన్నారు. తాము కేసులు ఏమిటో కనుక్కోవడానికి వచ్చామని, భూమిని ఇచ్చాక స్వాగతిస్తున్నామని అని కేసులు ఎందుకు పెడుతున్నాడన్నారు. కబ్జా పెట్టింది తాను ఇచ్చింది నేనైతే ఆయనకూడా వివరణ ఇవ్వాలని అన్నారు. ప్రజా క్షేత్రంలో ఆయన చేసిన తప్పులపై మాట్లాడుతున్నందుకే తాను హైకోర్టును ఆశ్రయించాడని, తాను ఎటువంటి ప్రభుత్వ కార్యకలాపాలకు అడ్డుపడలేదని, కార్యక్రమం ముగిసిన తరువాతనే కలిసి మాట్లాడానని, కార్యక్రమాన్ని అడ్డుకుంటే అడ్డుపడినట్లు అవుతుంది కదా నేను ఎలాంటి కార్యక్రమానికి అడ్డుపడలేదని వివరణ ఇచ్చారు.

# వ్యతిరేకీ.. అయితే వేటే..!

### ఉద్యమ నేతలు వర్సెస్ అధికార నేత !

### పరకాల బిఆర్ఎస్‌లో ముసలం !

(పరకాల-ప్రభాతవార్త)

పరకాల సెగ్మెంట్‌లో విచిత్రమైన ముసలం కొనసాగుతుందని అధికార పార్టీకి చెందిన అసంతృప్తి నేతలు గుసగుసలాడుతున్నారు. ఉద్యమ నేతలు ఒకవైపు,మరోవైపు అధికార నేత వర్గీయులు లోలోన రగిలిపోతున్నారని సమాచారం. అధికార పార్టీకి చెందిన నాయకులు లేదా కార్యకర్తలు ఎవరైనా ఆ అధినేతకు వ్యతిరేకంగా వ్యవహరించినా,మాట్లాడినా వేటు వేయడమే ఆ నేత అధికారం.




ఆత్మకూర్ మండలంలో టిఆర్ ఎస్ ఆవిర్భావం నుంచి ఉద్యమంలో పాల్గొని పార్టీకి క్రియాశీలకంగా పని చేసిన ఉద్యమ నేతపై దాడి చేయించడమే కాకుండా అతని వద్ద ఉన్న నగదు సైతం అపహరించేలా చేశారని కొందరు ఉద్యమ నేతలు బహిరంగంగా చర్చించుకుంటున్నారని క్రమశిక్షణ పేరుతో పరకాలలో ఇద్దరు మహిళా నేతలను సస్పెండ్ చేశారు.అలాగే ఆత్మకూర్, గీసుకొండ మండలాల పరిధిలోని ఇద్దరు ఉద్యమ నేతలపైన సస్పెండ్ వేటు వేయడంతో ఆ పార్టీలో ముసలం రాజుకుంటున్నది.దీంతో పరకాల నియోజకవర్గ నేతపై పార్టీకి చెందిన నాయకులు,ఉద్యమ నేతలు,నాయకురాళ్లు ఆ నేతకు వ్యతిరేకంగా గ్రూపు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం.ఇన్నాళ్లు ఆ నేత కోసం పని చేశాం.ప్రస్తుతం ఆయనను పరకాల సెగ్మెంట్‌లో లేకుండా చేయడానికి పూనుకుందామని గ్రూపు కడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎందుకంటే ఆ నేతకు వ్యతిరేకంగా మాట్లాడినా.. ఎవరైనా వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారని వారిని సైతం పార్టీ కార్యక్రమాలలో దూరంగా ఉంచుతున్నట్లు సమాచారం. కాగా ఇంత ఘనమైన చరిత్ర కలిగిన ఆ అధికార నేతకు తిరిగి టికెట్ వస్తుందా అనే సందిగ్ధ పరిస్థితులు ఉన్నాయని రాజకీయ విజ్ఞులు అభిప్రాయ వయక్తం చేయడం గమనార్హం.

## కారు బోల్తా.. పలువురికి గాయాలు



కాటారం, జూలై 19, ప్రభాతవార్త

మండలంలోని మేడిపల్లి గ్రామ శివారు వద్ద జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్న సమయంలో కారు అదుపు తప్పి బోల్తాపడింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హూదరాబాదులోని డిఆర్‌డిఓ కార్యాలయంలో సైంటిస్ట్‌గా పని చేస్తున్న ఈదుపుగంటి భూషణ్ రావు మరో ఇద్దరు వ్యక్తులతో కలిసి తన తండ్రి అస్తికలు కాళేశ్వరం గోదావరి నదిలో కలిపేందుకు కారులో కాళేశ్వరం వెళ్తున్నారు. కాగా మేడిపల్లి శివారు వద్ద ఆకస్మాత్తుగా ఆటో రావడంతో తప్పించబోయి సరిగ్గా అదే సమయానికి ఎదురుగా లారీ రావడంతో కారు కిందికి దూసుకెళ్లి కారు బోల్తాపడినట్లు తెలిపారు. కారులోని రెండు ఎయిర్ బ్యాగ్స్ ఓపెన్ కావడంతో కారులోని వ్యక్తులకు ఎలాంటి పెద్ద ప్రమాదం జరుగలేదు. ఈమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గడ్డి మందు తాగి వ్యక్తి ఆత్మహత్య




ఖానాపురం, జులై 19, ప్రభాతవార్త

జీవితంలో స్థిరపడలేక పోయానని మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బుదరావుపేట గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, ఎస్ఐ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఇదే గ్రామానికి చెందిన గుల్లపెల్లి జీవన్(24) జీవితంలో సరిగ్గా స్థిరపడలేదని మధ్యానికి బానిసై గడ్డి మందు తాగడంతో గమణించిన కుటుంబ సభ్యులు ఎంజిఎం ఆసుపత్రికి తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.మృతుని తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## డివిజన్‌లో విస్తారంగా వర్షాలు

### - నిండుకుంటున్న చెరువులు

నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త



రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో నర్సంపేట డివిజన్‌లో కూడా రెండు రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో డివిజన్‌లోని పలు ప్రాంతాలలో చెరువులు కుంటలు నిండుకుంటున్నాయి. ఇంత కాలం వర్షాల కోసం ఎదురుచూసిన రైతులు రెండు రోజుల నుండి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వ్యవసాయానికి ఎంతో ప్రాధాన్యత సందరించుకున్న నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా రెండు లక్షల ఎకరాల పైబడి ఎకరాలలో పలు రకాల పంటలు సాగు చేస్తున్నారు. డివిజన్‌లోని పాఖాల, రంగాయచెరువు, మాదన్నపేట, చెరువుల క్రింద సుమారు 50వేల ఎకరాలకు పైగా వరి పంట సాగవుతుంది. అదేవిధంగా పత్తి, మొక్కజొన్న వేరుశనగ మిర్చి పంటలను సైతం సాగు చేస్తుంటారు. డివిజన్‌లో చెరువులు కుంటలు రెండు తడువలు నిండుతేనే వరి పంట చేతికొస్తుంది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా చెరువుల్లోకి నీరు రావడంతో ఇప్పటికే వరి నాట్లు వేసిన రైతులు పొలాలను దంపు చేస్తున్నారు. బావుల క్రింద పత్తి, మొక్కజొన్న, వేరుశనగ పంటలను సాగు చేశారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షలు ప్రస్తుతం వేసిన పంటలకు జీవం పోసినట్లయింది. ఈ వర్షం ఇప్పటికే తగ్గుముఖం పడితే వేసిన పంటలు సురక్షితంగా ఉంటాయని మరో వారం రోజుల పాటు ఇలానే వర్షాలు కురిస్తే అన్ని పంటలు జాలువేరే పరిస్థితులు ఉంటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి

నెక్కొండ, జులై 19, ప్రభాతవార్త



చికిత్స పొందుతూ ఓ మహిళ మృతిచెందిన సంఘటన మండలంలోని మంగళితండా గ్రామంలో బుదవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మంగళితండాకు చెందిన భూక్య వెంకన్న కూతురు అయిన రాజేశ్వరి(21) గత సంవత్సరం దేవగిరి పట్టణం ములుగు జిల్లా వాకుండుతో రమేష్‌కు వివాహం చేశారు. అదనపు కట్టం కోసం వేదించగా వారి వేదింపులు తాలలేక గడ్డి మందు తాగగా చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నీమ్స్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతుని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జానీ పాషా వారు పేర్కొన్నారు.

## గెస్ట్ అధ్యాపకులను విధుల్లోకి తీసుకోవాలి

భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త




జూనియర్ గెస్ట్ అధ్యాపకులను సత్వరమే విధుల్లోకి తీసుకోవాలని , తొలగింపు నిర్ణయంను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి వేముల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం రావినారాయణరెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ 10 సంవత్సరాల నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజిలలో పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులను వేలాది మందిని తొలగిస్తూ వారి స్థానంలో కొత్తగా నోటిఫికేషన్ ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని, ఉపాధి కల్పించాల్సిన పాలకులు హక్కులను హరించివేస్తున్నారని ఆరోపించారు. వాస్తవానికి ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను అనేక సంవత్సరాల నుండి భర్తీ చేయకుండా మీనవేషాలు వేస్తుందని, గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న గెస్ట్ అధ్యాపకులను తొలగించటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. 2015 నుండి పనిచేస్తున్న వారిని క్రమబద్ధీకరణ చేయకుండా వారిని తొలగించటం సరికాదని, వారిని రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులను ఉపసంహరించని పక్షంలో ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, వెంకటేష్, ప్రేమ్‌కుమార్, రమేష్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు సబ్ రిజిస్ట్రార్ శుభాకాంక్షలు

భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త

భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారిగా పదవి భాద్యతలు చేపట్టిన కూతాటి రమాదేవిని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ బుధవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు. ములుగు నుండి భూపాలపల్లి ఆర్డీవోగా పదవి బాద్యతలు చేపట్టిన సందర్భంగా మొదటి సారి కలసి శుభాకాంక్షలు తెలిపారు.



# నేరాలు-దారుణాలు



## పదవి చేపట్టిననాటి నుంచే అగౌరవం

### - ఎంపిడివోపై ఎంపిపి ఆరోపణ

పరకాల, జులై 19, ప్రభాతవార్త



దళిత మహిళనైనా తాను ఎంపిపి పదవి చేపట్టినప్పటి నుంచి అగౌరవానికి గురి అవుతున్నానని మండల పరిషత్ అధ్యక్షురాలు తక్కళ్లపెల్లి స్వర్ణలత ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విడుదల చేసిన తన లెటర్ ప్యాడ్‌లో లిఖితపూర్వకంగా పరకాల ఎంపిడివో అనితపై తనను, తన పదవిని గౌరవించలేదని, సభలు, సమావేశాలకు తనను పిలవేదని ఆరోపించారు. దళిత మహిళనైన తనను బీసీ వర్గానికి చెందిన ఎంపిడివో అనిత ప్రభుత్వపరంగా నిర్వహించే కార్యక్రమాల సమాచారం. ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఆమెకు రాజకీయ నాయకులపై అధికారుల అండదండలు ఉన్నాయని, పైగా తనకు గొల్ల దేవుని అండ ఉందని చెబుతూ మర్యాద లేకుండా వ్యవహరిస్తున్నారి ఆరోపించారు. గత నెలలో జరిగిన తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో, బీసీ రుణాలు, ఉద్యోగుల బదిలీల విషయంలో తనకు ఎలాంటి సమాచారం అందివ్వడం లేదన్నారు. ప్రశ్నిస్తే నీకు చెప్పాల్సిన అవసరం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ విషయమై ఫిర్యాదు చేయగా మెమో వచ్చినప్పటికి పద్దతి మార్చుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద రాజకీయ కుటుంబం నుంచి వచ్చానని, నిన్ను ఏమి చేయలేవని మొండిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ కార్యాక్రమాల గురించి చర్చించాలంటే సహకరించడం లేదని ఆరోపించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తున్న ఎంపిడివోను బదిలీ చేయాలని ఎంపిపి స్వర్ణలత డిమాండ్ చేశారు.

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి



రాయపర్తి, జులై 19, ప్రభాతవార్త

సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ గారే నర్సయ్య అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని యాదవ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వీధులలో నిలిచి ఉన్న నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉండడం వలన దోమల మృద్ధి చెంది జ్వరాలు వస్తున్నాయన్నారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకొని సీజనల్ వ్యాధులు బారిన పడకుండా చూసుకోవాలన్నారు.

## అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దు

### ఎస్ఐ విజయ్‌కుమార్

రాయపర్తి, జులై 19, ప్రభాతవార్తతత



మండలంలోని గత రెండు రోజులుగా అతి భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళోద్దని ఎస్ఐ విజయ్‌కుమార్ అన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రమాధాలు చేయవద్దు. చెరువులు, బావులు, వాగులు, కాలుల వద్దకు ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లవద్దు. పిల్లలను ఇంటి నుంచి బయటకు పంపవద్దు, శిథిలావస్థలో ఉన్న ఇళ్లు, గోడలు, చెట్లకు దగ్గరా వెళ్లరాదు. కరెంటు స్థంబాలు, ట్రాన్స్‌ఫార్మర్లను తాకరాదన్నారు. వామనాలు నెమ్మదిగా జాగ్రత్తగా నడపాలన్నారు.

# రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ

**-రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి బుర్ర రమేష్‌కు లేదు**

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్**



భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త

రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని, రైతులకు రుణాలను మాఫీ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, వచ్చే ఎన్నికలలో గెలిచి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్ ఇస్తామన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి బిఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుందని, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్‌పై కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ మండిపడ్డారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బుర్ర రమేష్ గౌడ్ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఇస్లావత్ దేవన్ ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డిని విమర్శించే స్థాయి రమేష్ గౌడ్‌కు లేదని మండిపడ్డారు. బిఆర్ఎస్ నాయకులు మాటలుఅ దువులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని, లేకుంటే ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా నాయకులు బుర్ర కొమురయ్య గౌడ్, అంబాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ కమిటీ నాయకులు వెంకీ యాదవ్, తోట రంజిత్, రజనీకాంత్ గౌడ్, బౌతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కీర్తిబాయి**

**-యత్నారం గ్రామ మహిళా కమిటీ ఎన్నిక**

**-గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలిగా పుల్యాల లక్ష్మీ**

మహాముత్తారం, జూలై 19, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో శ్రీధర్‌బాబు గెలుపే ధ్యేయంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు జాడీ కీర్తిబాయి అన్నారు. ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబుల ఆదేశాల మేరకు బుధవారం మహాముత్తారం మండలంలోని యత్నారం గ్రామ మహిళా కమిటీని కీర్తిబాయి ఆధ్వర్యంలో ఎన్నుకున్నట్లు ప్రకటించారు. గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలుగా పుల్యాల లక్ష్మీ, ఉపాధ్యక్షురాలుగా నునావత్ కౌసల్య, ప్రధాన కార్యదర్శిగా కోడి పోసక్క, కోశాధికారిగా కోడి ఈశ్వరి, అధికార ప్రతినిధిగా భూక్య సరితను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు జాడీ రాజయ్య, యత్నారం సర్పంచ్ చీడం సుగుణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు పెద్దల కిష్టయ్య, బీసీసెల్ అధ్యక్షుడు బండి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పులియాల సమ్మయ్య, ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు కోడి లచ్చయ్య, వార్డు సభ్యురాలు ముక్కెర లావణ్య, నాయకులు పులియాల రాజబాబు, తమ్మిలి శోభన్ బాబు, చీడం రాజేందర్, సోషల్ మీడియా ఇంచార్జ్ పుట్టల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలల్లో సిఆర్‌టిలను నియమించాలి

**-డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి**

మహాముత్తారం, జూలై 19, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కేజీబీవి పాఠశాలల్లో సిఆర్‌టి, పిజి సిఆర్‌టి, ఏఎన్ఎంలను వెంటనే నియమించాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.తిరుపతి పేర్కొన్నారు. బుధవారం మహాముత్తారం మండలంలో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పాఠశాలల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు దాటిన ఉపాధ్యాయుల నియామకం జరుగక పోయే సరికి విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. మెద్యూల్ ప్రకారం బోధన జరుగడం లేదన్నారు. పాఠశాలల్లో కేర్ టేకర్ పోస్టులను వెంటనే మంజూరు చేసి నింపాలన్నారు. ప్రతి టీచర్‌కు టైం స్కేల్ అమలు చేయాలని, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఒకేషనల్ టీచర్స్‌ను పూర్తి కాలపు ఉద్యోగులుగా నియమించాలని డిమాండ్ చేశారు. కేజీబీవి పాఠశాలలు అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలే కాబట్టి ప్రతి పాఠశాలలో కొరత గల వసతిపాయాలను సమకూర్చాలని డిమాండ్ చేశారు. రెగ్యూలర్ ఉద్యోగులకు ఉన్న సెలవు సౌకర్యాన్ని కేజీబీవి ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎండి మోయిన్, విజయ్ కుమార్‌లతో పాటు కమిటీ సభ్యులు దేవిసింగ్, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటి కాలుపై జీపి కార్మికుల నిరసన

**-వర్షాన్ని సైతం లెక్కచేయని జీపి కార్మికులు**

**-డిమాండ్లు నెరవేరేంత వరకు సమ్మె కొనసాగుద్ది**

**-స్పష్టం చేసిన జీపి కార్మికుల జేఏసీ నాయకులు**

కాటారం, జూలై 19, ప్రభాతవార్త



ప్రభుత్వం జీపి కార్మికుల న్యాయ పరమైన డిమాండ్లను పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగించడం జరుగుతుందని ముఖ్య సలహాదారులు దోమల శ్రీనివాస్, మెంద మల్లేష్, ఇనుగాల కొండయ్యలు స్పష్టం చేశారు. బుధవారం కాటారం మండలకేంద్రంలో చేపట్టిన జీపి కార్మికుల నిరవధిక సమ్మె 14వ రోజులో భాగంగా శిభిరం వద్ద పంచాయతీ కార్మికులు ఒంటి కాలుపై ప్రదర్శన చేస్తూ నిరసించారు. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా జీపి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం నిరసించారు. ఈనిరసన కార్యక్రమంలో జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి శశి కుమార్, కోశాధికారి ఆత్కూరి రవి, మండల అధ్యక్షుడు పవ్వుల లక్ష్మీనారాయణ, కారోబార్లు పెరుగు దేవేందర్, మహేష్, కార్మికులు లచ్చయ్య, ఆత్కూరి రమేష్, జాగిరి మల్లయ్య, మంథని వెంకటి, ఎల్లారి, గౌరక్క, కమలక్క, రాజేశ్వరి, సమ్మక్క, మల్లక్కతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో జీపి కార్మికులకు సంఘీభావం



మహాముత్తారం, జూలై 19, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె బుధవారంకు 14వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో పంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపినట్లు సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు దూలం మల్లయ్య గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ సిబ్బంది సేవల గుర్తి కొనియాడారు. వారి న్యాయపరమైన డిమాండ్లను పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు దూలం మల్లయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ మండల రాజిరెడ్డి, పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షులు యండి షఫీ, ఉపాధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు మండల రాజు, రతన్ సింగ్, సేవ నాయక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ.లక్ష విరాళం



గణపురం, జూలై 19, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని శ్రీ పోచమ్మ తల్లి పునఃప్రతిష్ఠ ఆలయం నిర్మాణం కోసం గణపురం వాస్తవ్యులు రాచర్ల సరోజన-ఆనందం దంపతులు బుధవారం రూ.1,00,116ల చెక్కును అందజేశారు. ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఈసందర్భంగా ఆనందం దంపతులు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీ పోచమ్మ తల్లి ఆలయ పునఃప్రతిష్ఠ నిర్మాణ కమిటీ ఛైర్మన్ నాగపురి శ్రీనివాస్ గౌడ్, గణపురం సర్పంచ్ కమిటీ గౌరవ అధ్యక్షులు నారగాని దేవేందర్ గౌడ్, ఎంపిటీసీ మోటపోతుల శివ శంకర్ గౌడ్, పావుశెట్టి శ్రీనివాస్, పాశికంటి రామకృష్ణ, రౌతు కిషోర్, కొయ్యల గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**-కార్మికులకు రూ.19వేల వేతనం చెల్లించాలి**

**-వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఆందోళనకు దిగిన కార్మికులు**



భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని వారు చేపట్టిన ఆందోళన బుధవారంరకు 14వ రోజుకు చేరుకుంది. భూపాలపల్లి ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన జీపి కార్మికుల ఆందోళన వర్షం కురుస్తున్నప్పటికీ వర్షాన్ని లెక్క చేయకుండా గ్రామ పంచాయతీ కార్మికులు కారోబర్లు, బిల్ కలెక్టర్లు వర్షంలో తడుస్తూ ఆందోళన కొనసాగించారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలుపుతూ సమ్మెలో పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి చెన్నూరి రమేష్, ఏఐటియుసీ జిల్లా నాయకులు కుడుదుల వెంకటేష్, జాక్ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీధర్ గౌడ్‌లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జీపి కార్మికుల సమస్యలను సహృదయంతో అర్థం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని, వారు కష్టానికి తగిన ప్రతిఫలాన్ని అశిస్తున్నారని, గొంతెమ్మ కోరికలు కోరడం లేదన్నారు. జీపి కార్మికులకు నెలకు రూ.19వేల వేతనం చెల్లించాలని, రూ.10లక్షల ప్రమాద భీమా చెల్లించాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీపి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇప్పటికైనా కాలయాపన చేయకుండా జీపి కార్మికుల సమస్యలను పరిష్కరించి సమ్మె విరమింపజేయాలని కోరారు. ఆందోళన కార్యక్రమంలో జీపి కార్మికులు

# భవిష్యత్ తరాలకు అండగా బుద్ధ భవన్ నిర్మాణం

-ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

ప్రభాతవార్త-హన్మకొండ:

హనుమకొండలోని కుమార్‌పల్లిలో గల భగవాన్ బుద్ధ భవన్ పునర్నిర్మాణ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ మాట్లాడుతూ బుద్ధ భవన్‌ను పవిత్రంగా, ప్రజల శ్రమదానంతోని, కలిసికట్టుగా, ఐక్యతతోనే నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు. అందుకే ఇప్పటివరకు చెక్కు చెదరలేదని, అందరిలో ఐక్యత, ప్రేమ చాటినటు వంటి మహనీయులు బిఆర్ భగవాన్ దాస్ అని, అంబేద్కర్ ఆలోచన విధానంతోని ఈ ప్రాంతంలోని అనేక మంది యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన భవన ఈ బుద్ధ భవన్ అని అన్నారు. ఇక్కడ అనేక మందికి క్రీడలు, వయోజన విద్య, ఉపాధి అవకాశాల కోసం వసతి కల్పించి, ఎంతగానో తోడ్పడ్డారని అన్నారు. బుద్ధ భవన్ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పునర్నిర్మాణం పనులు చేపట్టే



విధంగా ఇక్కడికి వచ్చానని అన్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకునేలా పొందుపరచాలన్నారు. పునర్నిర్మాణ కమిటీ, అభివృద్ధి కమిటీ పని చేయాలని అన్నారు. ఇదే కాకుండా యూత్ కమిటీ, మహిళా కమిటీ కోసం కూడా నిర్మాణం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ లేనిన్, డా. అంబేద్కర్, సారయ్య, శ్యామ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలలో నాలాలను సందర్శించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్

ప్రభాతవార్త-హన్మకొండ:

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నయీమ్ నగర్ నాలా(పెద్దమోరీ)ని మరియు రాజాజీ నగర్‌లోని నాలాలను అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ప్రజలు ఎవరు ఉండకూడదని వారి కోసం ప్రభుత్వం పునరావాస కేంద్రాలు ఏర్పాటు



చేస్తుంది అన్నారు. భారీ వర్షం కారణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్న వెంటనే తనకు గాని కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన 18004251980, 970199 9645 టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలి అని సూచించారు. విద్యుత్ తీగలు తెగడం, పాత గోడలు కూలడం వంటి ప్రమాదాలు పసిగట్టాలని అన్నారు. ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉంది అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పరిస్థితులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, ఆర్డీవో వాసు చంద్ర, ఎంఎచ్‌ఓ రాజేష్, ఈఈ రాజయ్య, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, అధికారులు పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మిత్రులు



పర్వతగిరి, జులై 19, ప్రభాతవార్త

మండలంలోని బర్గుమడ్ల గ్రామంలో నాళ్ళం జయాకర్ గౌడ్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం జయాకర్ గౌడ్ దశదిన కర్మ సందర్భంగా తన మిత్ర బృందం అయిన జయాకర్ గౌడ్ కుటుంబానికిప్రస్తుతం రూ.1,50,100 జమ చేసి చెక్‌ని అందజేశారు. జయాకర్ కుటుంబానికి మేము ఉన్నాము, అన్ని వేళాల జయాకర్ కుటుంబానికి అండగా ఉంటాం అని తెలియజేశారు. జయాకర్ మిత్ర బృందమును చూసి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. స్నేహానికి నిలువెత్తు అర్థం జాయకర్ మిత్రబృందం.

# స్పోర్ట్స్ స్కూల్స్‌కు పర్వతగిరి మండలం నుండి ll మంది ఎంపిక



పర్వతగిరి, జులై 19, ప్రభాతవార్త

అకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలలోని స్పోర్ట్స్ స్కూల్స్‌లో ప్రవేశం కొరకు జరుగుతున్న ఎంపికలో రాష్ట్ర స్థాయికి పర్వతగిరి మండలం నుండి విద్యార్థులు ఎంపికైనట్లు పర్వతగిరి మండల నోడల్ ఆఫీసర్ గయపు లింగారెడ్డి తెలిపారు. వరంగల్ జిల్లాలోనే అత్యధికంగా పర్వతగిరి మండలం నుండే రాష్ట్రస్థాయికి 11 మంది ఎంపిక అవడం అభినందనీయమని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణ రావు, మండల నోడల్ అధికారి గాయపు లింగారెడ్డిలు అభినందనలు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో పర్వతగిరి ప్రాథమిక పాఠశాల నుండి నాగరాణి, ఆర్డీఎఫ్ రోళ్ళకల్ పాఠశాల నుండి ఎంచల్, ప్రేరిత, జగదీష్, శ్రీవిద్య, ఆర్డీఫ్ కల్లెడ పాఠశాల నుండి అయుషి, శ్రీవిత, నిత్యవర్ధిని, ప్రేరిత, విజ్‌డం పాఠశాల నుండి రాంచరణ్, విశ్వజెనిత్ పాఠశాల నుండి కళ్యాణ్ రామ్, అరుణ్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఎండి జలీల్, పర్వతగిరి మండల పీఈటిలు అనీల్ కుమార్, రవీనా, లింగమూర్తి, కుమార్, రమేష్, రాజు, పీయస్ పర్వతగిరి హెచ్ ఎం చంద్రమౌళి, విశ్వ జెనిత్ స్కూల్ హెచ్ ఎం హరికుమార్, ఎమ్మార్సి సిబ్బంది శిల్ప, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్రంలో 13 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి మంగళవారం తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ ఆధ్వర్యంలో కేయూలోని యూనివర్శిటీలోని పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షంలో తడుస్తు యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 13విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1356మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. డిగ్రీ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులు, పాలిటెక్నిక్ కళాశాల కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జేఏసీ సెక్రటరీ ఆర్డీప్రసాద్, జేఏసీ కో చైర్మన్‌జరుపుల చందులాల్, కోకన్వీనర్ డాక్టర్ అనిల్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్ నాగయ్య, జేఏసీ టెక్నికల్ ఇన్‌చార్జి డా.ఎం.సంగీత్‌కుమార్, డా.మధుకర్‌రావు, డా.శ్రీధర్‌కుమార్, డా.సుధీర్, తరుణ్, రమణబాబు, డా.మధుకర్‌రావు, డా.చీకటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సబితా ఇంద్రారెడ్డిని కలిసిన కేయూవీసీ ఆచార్య రమేష్

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :



బెంగళూర్ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిషన్ కౌన్సిల్(న్యాక్) కేయూకు ఏప్లస్ గ్రేడింగ్ ప్రకటించిన నేపథ్యంలో వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మాత్యులు సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చంను అందచేశారు. ఆచార్య రమేష్ విద్యాశాఖ కార్యదర్శిని వాకాటి కరుణ, కమి షనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్‌ను కూడా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందచేశారు. ఆచార్య రమేష్‌ను అభినందించారు.




# పరకాల ముసురు కుంది!

## రైతాంగం మురుస్తోంది!

పరకాల, జులై 19, ప్రభాతవార్త



వర్షాకాలం ప్రారంభం నుండి వానల కోసం అన్నదాతలు ఎదురు చూశారు. గత రెండు రోజులుగా ముసురు అందుకొని నిరాటకంగా వాన కురిపిస్తుంది. దాంతో పరకాల ప్రాంత రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రహదారులు కొట్టుకుపోయి లోలెవల్ వంతెనలు వరద ముంపుకు గురై రవాణా వ్యవస్థకు తీవ్ర ఆటంకంగా పరిణమించింది. కొన్ని గ్రామాల్లో పాత ఇల్లు, పూరి గుడిసెలు కూలిపోయి విషాదాన్ని మిగిలిస్తోందని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా ముసురు కురుస్తుండడంతో మొలకెత్తిన పత్తి విత్తన మొలకలు జాలు పట్టిపోయే పరిస్థితులు ఎదురుకానున్నాయని రైతాంగం చెబుతోంది. వర్షాకాలం ప్రారంభ దశలో బావుల నీరు నమ్ముకొని విత్తనాలు నాటారు. దీంతో తిరిగి విత్తనాలు వేయగా ఖర్చు రెండింతలు అయిందని రైతులు తెలిపారు. ఇదిలా ఉండగా మిర్చి నారు కోసం ఒకొక్కక్క విత్తనం చొప్పున అలుకు పోసినట్లు నాగారం గ్రామానికి చెందిన రైతులు తెలిపారు. అది కూడా ముసురు వల్ల జాలుపట్టి విత్తనాలు మొలకెత్తి పరిస్థితులు ఉత్పన్నం అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా వరినాట్లు ఊపందుకుంటున్నాయని కొందరు తెలిపారు.

# అండగా ఉంటానని భరోసా

- చిరును పరామర్శించిన నాగుర్ల

పరకాల, జులై 19, ప్రభాతవార్త



ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడులో గల ఒక హోటల్ యజమాని తెలం గాణ ఉద్యమ నాయ కుడు బాబుమియా (చిరం జీవి)పై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వర్గీయులు దాడి చేయగా నాగుర్ల పరామర్శించారు. బుధవారం చిరంజీవి వద్దకు వెళ్లిన రాష్ట్ర రైతు విమోచన కమీషనర్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరర్రావు, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. దాడి చెసిన వారిపై చర్య తీసుకునేలా చేస్తానని తెలిపారు. అన్ని వేళలా అండగా ఉండి ఆదుకుంటానని చెప్పారు. ఆయన వెంట లెంకాల శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, శ్రీకాంత్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ స్టేషన్ నిర్వహణ చేపట్టాలి

ప్రభాతవార్త-హన్మకొండ:

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్, విద్యుత్ భవన్, నక్కలగుట్ట, హన్మకొండ, కార్పొరేట్ కార్యాలయములో బుధవారం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు శ్రీ బి.వెంకటేశ్వరరావు, పి.గణపతి, శ్రీమతి పి.సంధ్యారాణి, పి.మోహన్ రెడ్డి, వి.తిరుపతి రెడ్డి, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎస్-ఈలతో, డీఈలతో, ఎస్ఏఏఓలతో విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ విడియో కాన్ఫెరెన్స్ సియండి శ్రీ అన్నమనేని గోపాల్ రావు మాట్లాడుతూ సబ్ స్టేషన్ నిర్వహణ చేపట్టాలన్నారు. అందులో ఆయిల్ లీకేజీ, బైండింగ్, యార్డు నిర్వహణ, ఏబి స్విచ్చెస్ తదితర వాటిని పరిశీలించాలన్నారు. 33 కెవి ఓవర్ లోడ్ ఫీడర్లను గుర్తించి వాటిపై భారంపడకుండా లోడ్ బ్యాలెన్సింగ్ చెయ్యాలన్నారు. డిస్కనెక్షన్, బిల్ స్టాప్ సర్వీసులను తనిఖీ చెయ్యాలన్నారు. నాయిబ్రాహ్మణ, ధోబీ ఘాట్, లాండ్రీ సర్వీసులు త్వరితగతిన మంజూరు చెయ్యాలన్నారు. వ్యవసాయ సర్వీసులు త్వరితగతిన మంజూరు చెయ్యాలన్నారు. దత్తత గ్రామాలలో పనులు పూర్తి చేసిన స్టాఫ్‌ను అభినందించారు. మీటర్ సేల్స్ పెంచాలన్నారు. విద్యుత్ బిల్లులను వినియోగదారులు ఆన్‌లైన్‌లో చెల్లించేలా ప్రోత్సహించాలన్నారు. విద్యుత్ అంతరాయాలు నివారించాలన్నారు. పెండింగ్ వర్క్ ఆర్డర్స్ పూర్తి చెయ్యాలన్నారు. వినియోగదారులు, రైతులతో సంబంధాలు మెరుగు పరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిజియంలు, ఎస్ఈలు, డీఈలు, ఎస్ఏఓలు, డిఈ తదితరులు పాల్గొన్నారు. త

# భారీ వర్షాలతో పురాతన ఇండ్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్



నర్సంపేట, జులై 19, ప్రభతవార్త

భారీ వర్షాలతో పురాతన ఇండ్లలో ఉండే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.బుధవారం మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు,రెడ్ అలర్ట్ ప్రకటించడం జరిగిందని విపరీతంగా వర్షాలు కురిసే అవకాశం ఉండడం వల్ల పురాతన ఇండ్లు,బావులు కూలే ప్రమాదం ఉంటుందని పురాతన ఇండ్లలో ఉండే ప్రజలు,పిల్లలు జాగ్రత్తగా ఉండాలని ఇల్లు కూలే పరిస్థితి ఉంటే తమకు తెలియజేస్తే అధికారులతో మాట్లాడి పునరావాసానికి కృషి చేస్తామని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ ఫ్లోర్ వేముల సాంబయ్య గౌడ్ అన్నారు.గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు పడుతున్నా ఇబ్బందులు,సమస్యలు తెలుసుకోవడం కోసం 22వ డివిజన్లో కౌన్సిలర్,వేముల సాంబయ్యగౌడ్ వాడంతా కలియతిరిగి డ్రైనేజీలలో ఇబ్బందులు ఉన్న చోట మున్సిపాలిటీ సిబ్బందితో నీటిని సరఫరా చేయించి అనంతరం శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ గత 9 సంవత్సరాలుగా నర్సంపేట నియోజకవర్గం ప్రజలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారని ఎన్నికలు వచ్చినప్పుడల్లా టిఆర్ఎస్ చోటామోటా నాయకులు ప్రజలతో డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామంటూ ప్రజలను మభ్యపెడుతూ వారి ఓట్లు దండుకోని గద్దెనెక్కిన నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎన్నికై నాలుగున్నర సంవత్సరాలు దాటిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఊసే ఎత్తడం లేదని ఏదేవా చేశారు.మున్సిపాలిటీ అధికారులు పారిశుద్ధ్యంపై దృష్టి సాధించడంతో పాటు పునరావాస కేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దండెం రతన్ కుమార్, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకటేశ్వర్లు, విద్యార్థి సంఘాల నాయకులు ఉత్తం కుమార్, 22వ డివిజన్ కార్యదర్శి తోగరు దేవేందర్, మున్సిపాలిటీ జవాను మాదాసి శ్రీనివాస్, సఫాయి సిబ్బంది మాదాసి కొమురయ్య, శ్రీకాంత్, సంపత్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మరో 5 రోజులు భారీ వర్షాల దృశ్య జాగ్రత్తలు పాటించండి

## -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త

రాష్ట్రంలో మరో 5 రోజులు భారీ వర్షాల దృశ్య జాగ్రత్తలు పాటించండి. వర్షాలు పడుతున్నందున అందరూ అప్రమత్తంగా ఉండాలి. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు అని నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావారణ చెబుతుంది.రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రైతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్స్,విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దన్నారు.వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళ్తుంటారు,తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. చెరువులలో చేపలు పట్టే వారు జాగ్రత్తగా ఉండాలన్నారు.వాహన దారు లు వెళ్లే క్రమంలో స్లీప్ అయ్యే అవకాశము ఉంటుంది.కావున హెల్మెట్ తప్పకుండా ధరించాలని అన్నారు.అలాగే రోడ్ పై లోతట్టు వాటర్ ఉన్న దాటే క్రమంలో ఒక్కసారి ఒక కర్రతో లోతు చూసిన తర్వాతే వాహన దారులు వెళ్లాలన్నారు.ఉరుములు మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్ద రైతులు నిలుచోవద్దన్నారు.ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలి.ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు.

# రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకి సన్మానం



నర్సంపేట, జులై 19, ప్రభాతవార్త

రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి సన్మానం చేశారు.బుధవారం నర్సంపేటకు మెడికల్ కళాశాల మంజూరైన సందర్భంగా వారి కృషిని అభినందిస్తూ,శుభాకాంక్షలు రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు తెలియజేశారు.

# చెరువు కట్టపై రైతుల పూజలు



చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామ పరిధిలోని రాళ్లకుంట కట్టపై బుధవారం రైతులు పూజలు చేశారు. ప్రతి యేటా రైతులు ఖరీఫ్ పంట కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పూజలు చేస్తారు. ఇందులో భాగంగానే రాళ్లకుంట కట్ట మైసమ్మ వద్ద రైతులు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించారు. పాడి పంటలతో రైతులు చల్లంగా ఉండాలని కట్ట మైసమ్మ తల్లిని వేడుకున్నారు. ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి రెండు పంటలు పండాలని వారు భగవంతున్ని వేడుకున్నారు. అనంతరం మైసమ్మ వద్ద జంతు బలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోరె రమేష్, ముత్యం వీరస్వామి, ఇస్లావత్ రామ్‌చందర్, ఇస్లావత్ సేవ్యా, ఇస్లావత్ లాస్య, వీరు, ముత్యం బద్రయ్య, పెద్దమ్మల సతీష్, వీఆర్ఎ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై దశల వారి పోరాటం

చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త

ఏళ్ల తరబడిగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై దశల వాగి పోరాటాలు నిర్వహిస్తామని డీటీఎఫ్ మండల కమిటీ బాధ్యులు ఆంగోతు భద్రయ్య అన్నారు. ఈ మేరకు మండలంలోని జల్లి, అమీనాబాద్, ఖాదర్‌పేట, కోనాపురం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన విరామ సమయంలో వారు తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో విఫలం అయిందన్నారు. ప్రభుత్వం అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను తాము ఖండిస్తున్నామన్నారు. త్వరగా పిఆర్సీ కమిటి వేసి జులై నుండి అమలు చేయాలన్నారు.అలాగే ఉద్యోగులకు సంబందించిన నూతన పెన్షన్‌కు బదులు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యావిధానం వ్యాపార రంగానికి అనుకూలంగా ఉందన్నారు. శాస్త్రీయ విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం అన్నారు. నాణ్యమైన విద్యను అందించి విద్యారంగానికి పదిశాతం నిధులు కేటియించాలన్నారు. లేని పక్షంలో దశల వారిగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ బాధ్యులు, సభ్యులు కొమురయ్య, ఉమాశంకర్, యాకయ్య, భద్రయ్య, కట్టస్వామి, వెంకటేశ్వర్లు, రవి, సాంబయ్య, రోజారాణి, మంజుల, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిపి అవిశ్వాసంపై నోటీసులు జారీ..!

చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త

చెన్నారావుపేట ఎంపిపి బాదావత్ విజేందర్‌పై అవిశ్వాసానిక సంబందించిన నోటీసులు బుదవారం జారీ అయ్యాయి. ఎంపిపిపై అవిశ్వాసం పెట్టాలంటూ ఇటీవలే సొంత అధికార పార్టీ ఎంపిటిసి సభ్యులు తీర్మాణం ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన ఆర్డీవో అందుకు సంబందించిన నోటీసులు స్థానిక మండల పరిషత్ కార్యాలయానికి జారీ చేశారు. ఎంపిటిసి సభ్యులు ఇచ్చిన తీర్మాణం మేరకు ఎంపిపిపై అవిశ్వాసం వచ్చే నెల 9న జరుగనుంది. అట్టి నోటీసులను కార్యాలయం సిబ్బంది. ఎంపిపితో సహా 11మంది సభ్యులకు చేరవేశారు.





# పారిశుద్ధ్య కార్మికులకు సంపూర్ణ మద్దతు



చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమ్మెకు వివిధ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. పెండింగ్‌లో ఉన్న సమస్యలు, న్యాయపరమైన డిమాండ్ల సాధన కోసం గ్రామ పంచాయతీ పరిశుద్ధ్య కార్మికులు చేపట్టిన దీక్షలు బుదవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, ఎంసిపిఐయు మండల నాయకులు జన్ను రమేష్‌లు దీక్ష వద్దకు చేరుకొని వారికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సమ్మెతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పేరుకుపోయిందన్నారు. ఓ వైపు వర్షాలు మరోవైపు పారిశుద్ధ్య లోపంతో ప్రజలు జ్వరాన భారిన పడుతున్నారన్నారు. కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. కార్మికులకు కనీసం వేతనం అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. డిమాండ్లు నెరవేరే వరకు సమ్మె కొనసాగించాలని ఇందుకు తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, పారిశుద్ధ్యనాయకులు, అబ్బుదాసి అశోక్, చంద్రయ్య, రాజు, దూడయ్య, రవి, మహేష్, కుమార్, రాజేందర్, సాంబయ్య, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



చెన్నారావుపేట, జులై 19, ప్రభాతవార్త

నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైద్యాధికారిణి డాక్టర్ సరోజ అన్నారు.నేడు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు బుదవారం వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లల ఎదుగుదలకు నులిపురుగులు ఆటంకం కలిగిస్తాయన్నారు. దీంతో వారు అనారోగ్యానికి గురవుతున్నారు. ఇందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలు ఆల్‌బెండోజోల్ మాత్రలు పూర్తిగా వేసుకోవాలన్నారు. అలాగే 2 నుండి 19 సంవత్సరాల గల పిల్లలు ఒక మాత్ర పూర్తిగా వేసుకోవాలన్నారు. అలాగే ఒకటి నుండి రెండు సంవత్సరాల గల చిన్నారులు సగం మాత్ర వేసుకోవాలన్నారు. మాత్రలు వేసుకోవడం వల్ల పొట్టలో ఉన్నటువంటి నులి పురుగులను నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె దావఖాన వైద్యులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులిపురుగులను నివారించి పిల్లల ఎదుగుదలకు సహకరించాలి

దుగ్గొండి, జులై 19, ప్రభాతవార్త

పిల్లల్లో ఏర్పడే నులిపురుగులను నివారించి పిల్లల ఎదుగుదలకు సహకరించాలని డా.కిరణ్‌రాజ్ అన్నారు. నేడు 1 నుండి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికి తప్పకుండా ఆల్బెండజోల్ మాత్రులు వేయించాలన్నారు. తమ తల్లిదండ్రులు మాత్రమే వేయించుకునేలా ప్రోత్సహించాలని, ఈ మాత్రలు వేసుకోవడము వలన ఎటువంటి భయాందోళలనకు గురి కావల్సిన అవసరము లేదన్నారు. ఈ మాత్రలు ప్రాథమిక వైద్యసిబ్బంది, ఆశాలు ప్రైవేటు, పభుత్వ పాఠశాలలో ఆల్‌బెండోజాల్ మాత్రలు వేస్తారన్నారు.

# భూక్య దేవ్ సింగ్ స్వంత మ్యానిఫెస్టో

**ఎమ్మెల్యేగా గెలిపిస్తే జిల్లాను సమగ్రాభివృద్ధి చేస్తా**



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** ములుగు జిల్లా రామచంద్రాపూర్ గ్రామానికి చెందిన విఆర్ఎస్ తీసుకున్న మున్సిపల్ అధికారి భూక్య దేవ్ సింగ్ తన స్వంత మ్యానిఫెస్టోతో ముందుకుపోతున్నారు. 16 సంవత్సరాల ముందుగానే మున్సిపల్ కమీషనర్ ఉద్యోగానికి రాజీనామా చేసి విఆర్ఎస్ తీసుకున్న ఆయన ములుగు ప్రాంతానికి సుపరిచితుడే. తన విద్యాభ్యాసం ఈ ప్రాంతంలోనే జరిగినప్పటికీ ఉద్యోగరీత్యా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ కాలం పనిచేశారు. రాజకీయాలంటే అమితాసక్తి ఉన్న ఆయన ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకుపోతున్నాడు. గత రెండు సంవత్సరాల నుండి ములుగు జిల్లాలో వేలాది మంది విద్యార్థులకు, పోటీ పరీక్షలు రాసే నిరుద్యోగులకు స్టడీ మెటీరియల్ ఇచ్చి ఆదుకున్నాడు, పర్యావరణ పరిరక్షణ కోసం జూట్ బ్యాగులు తయారు చేయించి జిల్లా ప్రజలకు పంపిణీ చేసి ప్రజల్లో పర్యావరణ పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం జిల్లా ప్రజల్లో ఎవరిచేతిలో చూసిన దేవ్‌సింగ్ జ్యూట్ బ్యాగులు కనిపించడం విశేషం. అయితే తాను ఇప్పటి వరకు ఏ రాజకీయ పార్టీలో చేరకుండా తన స్వంత ఎజెండాను తయారు చేసుకొని ప్రజల్లోకి వెళుతున్నారు. అవసరమైతే ఇండిపెండెంట్‌గా నైనా పోటీ చేసి ప్రజలకు సేవచేస్తాననడం ఆయన నిబద్ధతకు అద్దంపడుతుంది. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ఐదు సంవత్సరాల గౌరవ వేతనం రైతులు, స్త్రీ సంక్షేమం, పేద విద్యార్థులకు, వికలాంగులకు, అనాధల కోసం, తెలంగాణ ఉద్యమకారుల కోసం, హమాలీలు, డ్రైవర్ల కోసం కేటాయిస్తానని పేర్కొంటున్నారు. తన స్వంత ఖర్చులతో నియోజకవర్గంలో అన్ని మండల కేంద్రాలలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చి వారి జీవితాలను నిలబెడతానని హామీ ఇస్తున్నారు. ములుగు గడ్డమీద పుట్టిన ప్రతి బిడ్డకు ఇంజనీరింగ్ మరియు మెడిసిన్ విద్యార్థులకు మరియు వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతీ యువకులకు ఉచిత కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసి, వసతి సౌకర్యం కల్పిస్తానని ఆయన తెలిపారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేటను, ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామాన్ని మండలాలుగా ఏర్పాటు చేస్తానని, వెంకటాపూర్ మండలంలో మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు, రామప్ప లక్నవరంలను టూరిజం హబ్‌గా ఏర్పాటు చేస్తానని తెలిపారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఆర్డీవో కార్యాలయం ఏర్పాటు చేస్తానని, మినీ బస్టాండ్, అగ్నిమాపక కేంద్రం, పాలిటెక్నిక్ కాలేజీ ఏర్పాటు చేస్తానని ఆయన పేర్కొంటున్నారు. తాడ్వాయి మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటుతో పాటు పీహెచ్‌సిలో 108 అంబులెన్స్ ఏర్పాటు చేసేలా కృషిచేస్తానన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఏర్పాటు, అగ్నిమాపక కేంద్రం, గుండ్లవాగు ప్రాజెక్టు పునఃనిర్మాణం చేపట్టి ఆయకట్టుకు సాగునీరందిస్తానని అంటున్నారు. అలాగే కన్నాయిగూడెం, మంగపేట, కొత్తగూడ, గంగారం మండలాల్లో బస్టాండ్‌లు ఏర్పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో 108 అంబులెన్స్ ఏర్పాటు చేయడంతో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇస్తున్నారు.




## 23న ములుగులో టియుడబ్ల్యుజ

**(ఐజెయు) జిల్లా ప్రథమ మహాసభ**



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐజెయు) ములుగు జిల్లా మొదటి మహాసభ జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాలులో ఈ నెల 23 ఆదివారం ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు టియుడబ్ల్యుజెయు (ఐజెయు) ములుగు జిల్లా కన్వీనర్ ఎండీ. షఫీ అహ్మద్ తెలిపారు. ఈ సమావేశానికి ప్రాథమిక సభ్యులు అందరు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ జిల్లా మహాసభకు టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షుడు నగునూరు శేఖర్, ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ, జాతీయ కౌన్సిల్ మెంబర్ దాసరి క్రిష్ణారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాడిపల్లి మధు లు హాజరవుతున్నారని ఆయన తెలిపారు.

## రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలి

**జిల్లా కార్యదర్శి బత్తుల దేవకీ రాణి**



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** రాజకీయాల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని సామాజిక మహిళా న్యాయవేదిక ములుగు జిల్లా కార్యదర్శి బత్తుల దేవకీ రాణి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముందు చూపు లేని పాలకులను ప్రజా సమస్యలు పట్టించుకోని నాయకులు ములుగు జిల్లాను అభివృద్ధి చేయలేక షో రాజకీయాలు చేస్తున్నారని ఆమె తెలిపారు. ప్రజలకు శాపంగా మారిన విలువలు లేని రాజకీయ పార్టీలకు వచ్చే ఎన్నికల్లో చరమగీతం పాడాలని ఆమె పిలుపునిచ్చారు.

## ఎమ్మెల్యేను విమర్శించేస్థాయి బిఆర్ఎస్‌కు లేదు



**వెంకటాపురం(నూగూరు), జూలై19,ప్రభాతవార్త:** ఎమ్మెల్యే పోదెం వీరయ్యను అధికారపార్టీ నాయకులు విమర్శించి, పిర్యాదు చేయడం పట్ల మండల కాంగ్రెస్ నాయకులు స్పందించారు ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను వారు ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక బిఆర్ఎస్ నాయకులు దొంగెదొంగ అన్న చందంగా ఉందని కేసిఆర్ భద్రాచలంకి ఇచ్చిన హామిలపై పిర్యాదుచేస్తే ఇక్కడి స్థానిక నాయకులు ఎమ్మెల్యేపై మాట్లాడం విడ్డూరంగా ఉందన్నారు పది సంవత్సారాలు అధికారంలో ఉండి స్థానికంగా ఉన్న ఇసుక,మట్టి,విత్తనాల దందాతో కాలయాపన చేశారు అని మోసపూరిత వాగ్దానాలు చేసింది ఎమ్మెల్యేకాదు అని మండలంలో ఇచ్చింది బిఆర్ఎస్‌నాయకులే అని మండలకేంద్రంలో సెంట్రల్‌లైటింగ్,ప్రాజెక్ట్‌కాలువలు,అందరికి డబుల్‌బెడ్ రూం ఇళ్ళు అంటూ ఊదరకొట్టింది బిఆర్ఎస్ నాయకులే తప్పా కాంగ్రెస్ నాయకులు,ఎమ్మెల్యే కదన్న విషయం గుర్తుంచుకోవాలన్నారు ఇటువంటి ఆధారాలు లేకుండ తప్పుడు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకత్వానికి ప్రజలే బుద్ది చెబుతారు అన్నారు ఈకార్యక్రమంలో వైస్‌ఎంపీపీ,మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్,సొసైటి అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు,ఎంపిటిసి గార్లపాటి రవి,రమేష్,పల్నాటి ప్రకాశరావు,బట్టి ఈశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

## నేడు జాతీయ నులిపురుగుల దినోత్సవం

**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు నేడు జాతీయ నులి పురుగుల దినోత్సవం నిర్వహిస్తున్నామని డీఎంఅండ్‌హెచ్‌ఓ డా. అల్లెం అప్పయ్య తెలిపారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని గురువారం ములుగు మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల బండారుపల్లిలో ప్రారంభిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. జాతీయ నులి పురుగుల కార్యక్రమంలో 2016 లో ప్రారంభమైందని, ఇది సంవత్సరంలో రెండు సార్లు ఈ కార్యక్రమాన్ని ఒకటి నుండి 19 సంవత్సరాల వయస్సు కలిగిన పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరుగుతుందని తెలిపారు. ఒకటి నుండి రెండు సంవత్సరాల పిల్లలకు అర ట్యాబ్లెట్ లేదా 200 మి.గ్రా రెండు సంవత్సరాల నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు 400 మి .గ్రా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ మాత్ర వేయడం వలన పోషకాహార లోపం కలుగకుండా ఉంటుందని, రక్తహీనత కలుగదని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో 73,244 మందికి ఈ మాత్రలు వేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎవరైన తప్పితే వారికి తిరిగి 27వ తేదీన వేస్తారని ఆయన తెలిపారు.

## జలయమైన ఎస్సీ కాలనీ

**ప్రతి ఏడాది ఇదే పరిస్థితి**

**శాశ్వత పరిష్కారం చూపని అసమర్ధ బీఆర్ఎస్ ప్రభుత్వం**

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు రఘు**

**ఏటూర్‌నాగారం, జూలై 19, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వర్షపునీటితో జలమయమైంది. ప్రతి సంవత్సరం ఇదే పరిస్థితి నెలకొందని శాశ్వత పరిష్కారం చూపని అసమర్ధ ప్రభుత్వం బీఆర్ఎస్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు అన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎస్సీ కాలనీని మరియు గోదావరి కరకట్టను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎ స్సీ కాలనీ వర్షపునీటితో జలమయంగా మారిందని, ఎస్సీ కాలని గుండా వర్షపునీరు వాగులోకి వెళ్లాల్సి ఉన్నా సైడ్ డ్రైనేజ్‌లు ఎ స్సీ కాలనీ వరకే ఉండటంతో వర్షపునీరంతా ఎస్సీ కాలనీలో చేరడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేదని అన్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఇదే పరిస్థితి నెలకొందని మండి పడ్డారు. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఎస్సీ కాలనీ వాసులకు 51 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరై 5 సంవత్సరాలు గడిచినా పూర్తి చేసి లబ్ది దారులకు అందజేయడం శోచనీయమన్నారు. రామన్నగూడెం కరకట్ట ప్రమాదస్థాయికి దిగువన ఉందని, అధికారులకు మందస్తు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కరకట్ట విషయం, ఎస్సీ కాలనీ విషయం ములుగు ఎమ్మెల్యే సీతక్క ప్రభుత్వం దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఇంత నిర్లక్ష్యం సరైంది కాదన్నారు. వెంటనే అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. .ఎంపీటీసీ గుల్ల శ్రీలత దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల చిన్న యల్లయ్య, ఎండి రియాజ్, సులేమాన్, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులు సెలవులను

**ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని**



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఆదేశానుసారం జిల్లాలోని ఉపాధ్యాయులు జనవరి 2023 నుండి జూన్ నెలాఖరు వరకు తీసుకున్న సెలవుల వివరాలు సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా ఏ ఉపాధ్యాయుడు కూడా సెలవులను వినియోగించుకోకూడదని అనుమతి లేకుండా విధులకు హాజరు కానటువంటి ఉపాధ్యాయులపై ఉన్నతాధికారుల ఆదేశానుసారంతో శాఖ పరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటి నుండి ఉపాధ్యాయుల సెలవుల వివరాలు ప్రతి నెల 5 వ తేదీలోగా ఐఎస్ఎంఎస్ పోర్టల్‌లో నమోదు చేయాలని డీఈఓ పేర్కొన్నారు. విద్యాశాఖ సమగ్ర శిక్ష క్వాలిటీ కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని 29 స్కూల్ కాంప్లెక్స్‌ల ప్రధాన ఉపాధ్యాయులు విధిగా వారి పరిధిలో ఉన్నటువంటి 353 ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్నటువంటి 1093 ఉపాధ్యాయుల వివరాలు ఐఎస్ఎంఎస్ పోర్టల్ లో నమోదు చేస్తూ నివేదిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుందని మరియు వాడుకున్నటువంటి సెలవులు ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకంలో వాటి వివరాలు నమోదు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## విధుల్లో చేరిన నూతన ఆర్డీవో



**ములుగు, జూలై 19, ప్రభాతవార్త :** ఇటీవల బదిలీపై ములుగు ఆర్డీవోగా వచ్చిన సత్యపాల్ రెడ్డి గురువారం విధుల్లో చేరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

# కాంగ్రెస్ హయంలోనే రైతులకు ఇబ్బందులు

## పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.. నిరసన సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**నడికూడ,ప్రభాతవార్త:**

కాంగ్రేస్ హయాంలోనే రైతులు ఇబ్బందులు పడ్డారని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.రైతులకు ఉచిత కరెంట్‌పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రేస్ వైఖరిని నిరసిస్తూ హన్మకొండ జిల్లా పరకాల నియోజక వర్గం నడికూడ మండలంలోని నడికూడ,రాయపర్తి గ్రామాలలో రైతు వేదికలో రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రేస్ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని కరెంట్ కష్టాలకు కారణమే కాంగ్రేస్ అని అసమర్ధ,దుష్ట పాలన వల్ల రైతులు అరిగోస పడ్డారని అందుకే ఆ పార్టీకి ప్రజలు చరమ గీతం పాడారన్నారు.రేవంత్ రెడ్డి వ్యవసాయానికి 3 గంటలు చాలని మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తూ వ్యవసాయం తెలిసినోడు మాట్లాడిన మాటలేనా అని రైతులు నవ్వుకుంటున్నారని నవ్వుల పాలనై ఆ పార్టీని పాతాళంలో పాతి పెట్టాలని ఎమ్మెల్యే కోరారు.కాళేశ్వరం వంటి గొప్ప ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని సశ్య శ్యామలం చేసిన అపరభగీరదుడు సీఎం కేసీఆర్ అన్నారు.ఈ సమావేశంలో భాగంగా పలువురు రైతులు కూడా మాట్లాడారు.రైవంత్ రెడ్డి మట్లాడిన మాటలను పలువురు రైతులు వ్యతిరేకించారు.

**కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

నడికూడ మండల కేంద్రంలో మరియు రాయపర్తి గ్రామంలో కేఎన్‌ఆర్ సంస్థ వారి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు.నియోజక వర్గంలో నెలకొల్పిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమలో ఉద్యోగ నియామకాల్లో మహిళలకే మొదటి ప్రధాన్యత ఉంటుందని మహిళలందరు కుట్టు మిషన్ శిక్షణ తీసుకోవాలన్నారు.

**గ్రామ పంచాయతీ,అంగన్వాడి భవనం,సీసీ రోడ్ల ప్రారంభం**

నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన మహిళా, గ్రామపంచాయతీ, అంగన్వాడి భవనాలను,అంతర్గత సీసీ రోడ్లను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రారంభించారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు.





# పండ్లతోటల సాగుకు ప్రభుత్వం రాయితీ



**తొర్రూరు రూరల్, జూలై 19, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఉద్యానవనశాఖ ద్వారా పండ్లతోటల, ఆయిల్ ఫామ్ సాగును విస్తరించడానికి ఉపాధిహామీ పథకం ద్వారా ఆర్ధికసాయం అందిస్తూ ప్రోత్సహిస్తుందని తొర్రూరు డివిజన్ ఉద్యానవనశాఖ అధికారి రాకేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో ఎస్సి, ఎస్టి, చిన్న, సన్నకారు రైతులు ఉపాధిహామి జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరు పండ్లతోటల సాగుకు అర్హులన్నారు. ప్రతి రైతుకు ఐదు ఏకరాల వరకు రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతుకు తప్పనిసరిగా బోరుబావి ఉండాలని, ఈపథకంలో డ్రిప్ పరికరాలకు 90శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు జాబ్‌కార్డు, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా, పట్టాపాస్‌బుక్ జిరాక్స్, రెండు పాస్‌పాటోలు, ధరఖాస్తు ఫారంతో ఉపాధిహామి సిబ్బంది లేదా ఉద్యానవన అధికారులను సంప్రదించాలని రాకేష్ తెలిపారు.

# సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త

**మహబూబాబాద్, జూలై19, ప్రభాతవార్త**



ప్రజలు తమ ఫోన్‌లో వచ్చిన అనవసర లింక్‌లను ఓపెన్ చేసి సైబర్‌నేరగాళ్ల ఉచ్చులో పడొద్దని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. వర్క్‌ఫ్రమ్ హోమ్ అంటు మీలో ఎవరైనా ఉద్యోగం కోసం గూగుల్‌లో వెతుకుతున్నారా మీ ప్రొఫైల్‌ను అప్‌డేట్ చేస్తున్నారా అయితే జాగ్రత్తగా ఉండాలన్నారు. పోలీసులు సైబర్‌నేరాల పట్ల ఎన్ని చర్యలు చేపడుతున్నా రోజురోజుకు సైబర్‌నేరాలు మాత్రం పెరిగిపోతున్నాయన్నారు. సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్నప్పటికీ కొంతమంది అమాయకులు, చదువుకున్న యువత కూడా సైబర్ కేటుగాళ్ల చేతిలో బలై వారి తల్లిదండ్రులు కష్టించి సంపాదించిన డబ్బులు పోగొట్టుకుంటున్నారన్నారు. ఇప్పుడు సైబర్‌నేరగాళ్లు కొత్తగా యువతను టార్గెట్ చేసుకొని ఏదో ఒక ప్రైవేట్ కంపెనీ పేరుతో జాబ్ ఆఫర్‌చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారన్నారు. ఇటీవల కేసముద్రం కు చెందిన వ్యక్తి ఉద్యోగ ప్రయత్నం కోసం గూగుల్ సెర్చ్‌ఇంజన్‌లో వెతికి సుమారు 5లక్షల ఇన్వెస్ట్‌చేసి మోసపోయాడన్నారు. ఎవరు కూడా అనధికారిక వెబ్‌సైట్‌లలో వివరాలు నమోదు చేయొద్దన్నారు. మీలో ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే వెంటనే 1930కి ఫోన్ ద్వారా లేదా డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైమ్.జీవోవి.ఇన్‌లో లాగిన్ అయి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

# రానున్న ఎన్నికల్లో రైతుల చేతిలో కాంగ్రెస్ గల్లంతు

**-మూడుగంటల ఉచితకరెంటు అంటున్న కాంగ్రెస్, 24గంటల ఉచితకరెంటు అంటున్న బిఆర్ఎస్ రైతన్న ఆలోచనచేయి..**

**– ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్**

**గార్ల, జులై19 ప్రభాతవార్త:**

వ్యవసాయ రంగానికి 24గం.ల విద్యుత్ అవసరం లేదని, 3గం.లు ఉచితవిద్యుత్ సరిపోతుందని ప్రకటనలు చేసిన కాంగ్రేస్‌పార్టి, 24గంటల పాటు నాణ్యమైన ఉచితవిద్యుతు అందిస్తు రైతుకు విన్నుముకగా ఉంటున్న కేసిఆర్ బిఆర్ఎస్ పార్టి పాలన కావాలో శ్రద్దగా ఆలోచన చేయి రైతన్న.. రానున్న ఎన్నికల్లో రైతుల చేతిలొ కాంగ్రేస్ పార్టికి పతనంతో పాటు గల్లంతు కావడం ఖాయమని ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ అన్నారు. రాష్ట్రంలో రైతుకు 3గంటలే విద్యుత్ సరిపోతుందని, 24గంటలు అవసరం లేదని కాంగ్రేస్‌పార్టి టిపిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రైతువేధికల వద్ద రైతుతో సమావేశం నిర్వహించి కాంగ్రేస్‌పార్టి కుట్రలను రైతులకు వివరించాలని బిఆర్ఎస్ పార్టి వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ ఆదేశాల మేరకు బుధవారం మండల పరిధి ముల్కనూరు రైతువేధికలో నిర్వహించిన రైతుల సమావేశంలో ఆమే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రేస్‌పార్టి హయాంలో కరెంటు కోతలతో నీరందక కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే చూడలేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయని సూచించారు. రైతుకు రైతుబంధు, రైతుభీమా అందిస్తు రైతుకు వెన్నుముకగా నిలిచిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ప్రపంచంలో ఏనాయకులు లేరని అన్నారు. రైతుఅభ్యున్నతికి పాటుపడుతున్న ప్రభుత్వం కేసిఆర్ ప్రభుత్వమని, కాంగ్రేస్ ప్రభుత్వంలో అష్టకష్టాలు పడ్డామని రైతుల మాటల్లో వింటుంటే గర్వంగా ఉందని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని అందుకు రైతులు, ప్రజలు ఓటుతో నిరూపించాలని ఆమే అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహన్, మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచు వట్టం జానకీరాణి, మండల బిఆర్ఎస్ నాయకులు, రైతులు, తదితరులున్నారు.

**ఎంపిటిసి శీలంశెట్టి రమేష్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే:**

మండల పరిధి ముల్కనూరు రైతువేధికలో రైతులతో నిర్వహించిన సమావేశం అనంతరం కాలుకు గాయమై విశ్రాంతి తీసుకుంటున్న ఎంపిటిసిల సంఘం మండల అద్యక్షులు శీలంశెట్టి రమేష్‌ను ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ ఆయన సొంతనివాసంలో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా కాలుకు గాయం వివరాలను అడిగితెలుసుకొని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించి మనోధైర్యం అందించారు. ఆరోగ్యం తొందరగా కుదుటపడాలని ఆమే కోరారు. ఎంపిపి మూడ్ శివాజీచౌహన్, మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు ఖదీర్‌బాబా, నాయకులు మీగడశ్రీనివాస్, రెడ్డిమల్ల ఉమేష్, తదితరులున్నారు.






# పెరుగుతున్న గోదావరి ఉధృతి

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన అధికారులు

## ముంపు ప్రాంతాల్లో ప్రజలను అప్రమత చేయాలి

## పొద్మూరుపై అధికారులు దృష్టిసారించాలి

**మంగపేట జూలై19, ప్రభావార్త**

మంగపేట మండలంలోని లోతట్టు ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. మండలంలోని పొద్మూరులో శివారులో ఉన్న గోదావరి వరద ఉధృతిని తహశీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులు, ఎస్ఐ తాహెర్‌బాబా, ఇంచార్జి ఎంపీడిఓ పి.శ్రీనివాసులు, ఆర్ఐ కుమారస్వామి పరిశీలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారికి వరద ముంపు ఏమైనా ఉంటుందా ఉంటే వారి కోసం ప్రత్యేకంగా పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆధికారులు ఆలోచన చేస్తున్నారు. గత 4రోజులుగా తెలంగాణా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి గోదావరికి వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో లోతట్టు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పొద్మూరు గోదావరి పుష్కరఘాట్ వద్దకు ఎవరూ వెళ్ళవద్దని అధికారులు సూచించారు. ఆప్రాంతానికి రోడ్డుకు అడ్డంగా బారికేడ్‌లు ఏర్పాటు చేశారు. పాత, కూలడానికి సిద్దంగా ఉన్న ఇళ్ళను కాలీ చేయాలని అధికారులు కోరుతున్నారు. కురుస్తున్న బారీ వర్షాలకు ఇల్లు కూలే ప్రమాదం ఉందని గ్రామాల్లో సమాచారాన్ని ఎప్పటి కప్పుడు తెలియజేయాలని క్రింది స్థాయి సిబ్బందిని తహశీల్దార్ ఆదేశించారు. మండలంలోని లోతట్టు ప్రాంతాలైన పొద్మూరు. మంగపేటలోని సినిమాహాల్ ప్రాంతం, వడ్డెర కాలనీ, చుంచుపల్లి, ఓడగూడెం, రాజుపేట, కత్తిగూడెం, అఖినేపల్లి మల్లారంలోని ఎస్సీ కాలనీ, కమలాపురం దితర గ్రామాల్లో రెవెన్యూ పోలీస్ అధికారులు సందర్శించి ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. గత 4రోజులుగా మంగపేట మండలంలో కురుస్తున్న బారీ వర్షాలకు మంగపేట మండలంలోని తిమ్మంపేట గ్రామంలోని ఎస్సీ వాడలో దీగొండ చిరంజీవి నివాసం ఉంటున్న ఇల్లు బుధవారం కూలి పోవడంతో ఆయన



కుటుంబం కట్టు బట్టలతో మిగిలారు వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాదితుడు కోరుతున్నాడు.




# ఉద్యోగులు అంకిత బావంతో విధులు నిర్వహించాలి

## జిల్లా వైద్యాధికారి డా.కాజీపేట వెంకటరమణ

## టిఎన్‌జివోస్ వరంగల్ జిల్లా అధ్యక్షల గజ్జెల రామ్‌కిషన్



**వరంగల్ జూలై19 ప్రభాతవార్త:**
వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఆఫీస్ సూపరిండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీమతి చంద్రకళ అడ్మిన్‌స్ట్రేటివ్‌గా పదోన్నతిపై వెల్తున్నందుకు కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో అభనందన వీడ్కోలు సభా నిర్వహించారు. ఈ సంధర్బంగా జిల్లా వైధ్యాధికారి డా.కాజీపేట వెంకటరమణ, టిఎన్‌జివోస్ వరంగల్ జిల్లా అధ్యక్షల గజ్జెల రామ్‌కిషన్ మాట్లాడుతూ దాదాపుగా మూడు సంవత్స రాలుగా తమ కార్యాలయంలో పని చేసిందని అందరి మన్నలు పోందిందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేధిక కో కన్వీనర్ బత్తిని సుధర్శన్ గౌడ్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు డా.చల్లా సుధర్శన్ గౌడ్, డా.పద్మశ్రీ. డిప్యూటి డెమో అనిల్ కుమార్, టిఎన్‌జివోస్ జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, మెడికల్ ఫోరం అధ్యక్ష కార్యదర్శులు మాడిశెట్టి శ్రీనివాస్, రజినీకాంత్, కార్యాలయ సిబ్బంది రాధిక, పృధ్వీ, విజయలక్ష్మి, పద్మ, సరిత, ప్రకాశ్ రెడ్డి, నితిన్, విధ్యాసాగర్ రెడ్డి, మేరీ, సంజీవ్, ప్రతాపగిరి ప్రసాద్, నాగరాజు, శ్రీనివాస్, వెంకన్న, వేణు, క్రాంతి, చక్రపాణి, సతీష్, మదు పాల్గొన్నారు.

## దండెపల్లి గ్రామ నిధుల కర్చుపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి

**ఎల్కతుర్తి జూలై19 ప్రభాతవార్త:**
మండలంలోని దండెపల్లి గ్రామంలో ప్రభుత్వం నుండి వచ్చిన నిధుల ఖర్చుపైన సమగ్ర ధర్యాప్తు చేపట్టాలని ధలిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధండేపల్లి గ్రామంలో ప్రభుత్వం నుండి విడుదలైన నిధులను పెద్ద ఎత్తున ఉపయోగించారు. కానీ అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్టుగా ఉందని గ్రామంలో సైడ్ కాలువలు సిసి రోడ్లు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా పనులు చేశారు. చేసిన పనుల్లో అదికారులు పర్యవేక్షణ కొరవడిందని గ్రామ పంచాయితీ నిధుల నుండీ తడి చెత్త పొడి చెత్త వేరుగా పేకరించడానికి ప్లాస్టిక్ డబుల్ కొనుగోలు చేశారు. ఇంటింటికి చెత్త సేకరణ లేదని గత మూడు నెలలుగా గ్రామంలో వీధిలైట్లు వెలగడం లేదని క్రీడా మైధానం కొరకు కుంటను పూడ్చి మైదానాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలో ఖర్చుచేసిన నిధులపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం మూలంగా ప్రజాధనాన్ని వృధాగా ఖర్చు చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు నిర్మల మనోహర్, జిల్లా సహాయ కార్యదర్శి శనిగరం రాజ్ కుమార్, ధామెర లక్ష్మణ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# పేదలకు ఇండ్ల పట్టాలు పంపిణీకి కట్టుబడి ఉన్నాం



ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌషక్ రెడ్డి

**వరంగల్ జూలై19 ప్రభాతవార్త:**
కమాలా పూర్ మండలంలో మరిపెల్లి గూడె, వంగపల్లి గ్రామాల్లో ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, హుజురా బాద్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జ్ పాడి కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. గత 20 సంవత్స రాలలో ఎవరు చేయని పని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేశారని అబ్లిదారులు ఆనందం వ్యక్తం చేశారు. కమలాపూర్ మండలం మరిపెల్లి గూడెంలో 81 ఇండ్ల స్థలాలకు, వంగపల్లిలో 51 ఇండ్ల స్థలాలకి ఇండ్ల పట్టాలు పాడి కౌశిక్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి శ్రీకాంత్, జడ్పిటిసి కళ్యాణి అక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్ సంపత్ రావు, మరిపెల్లి గూడెం గ్రామ సర్పంచ్ ఇనుగాల కిరణ్మయి విజయ్, వంగపల్లి సర్పంచ్ సారయ్య, ఆయా గ్రమాల ఎంపిటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు బిఆర్‌ఎస్ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కెసిఆర్, పాడి కౌశిక్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం



**వరంగల్ జూలై19 ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కెసిఆర్, ప్రభుత్వవిప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చిత్ర పటాలకు బుధవారం మర్రిపల్లి గూడెంలో పాలభిషేకం చేశారు. కమలాపూర్ మండలం మరిపల్లిగూడెంలో బీసీ నివేశస్థలాల పట్టాలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి 84 మంది అబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు గత 20 ఏళ్లుగా నివేశస్థలాల పంపిణీ జరగక అద్దె ఇళ్లలో ఉంటున్నామని, పాడి కౌశిక్ రెడ్డి ప్రత్యక చోరవతో ఇళ్ల పట్టాలు అందించి, సోంతింటి కల నెరవేర్చారన్నారు. ఈ సందర్బంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇనుగాల కిరణ్మయి విజయ్, ఉప సర్పంచ్ సోగాల రాజు, పాలక వర్గ సభ్యులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, భారస నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండర్స్ ల్యాబ్ సంస్థను ప్రారంభించిన మంత్రి కేటీఆర్

## ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ నిర్వాహకులను ప్రశంసించిన మంత్రి.. పాల్గొన్న నన్నపునేని

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**
విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికి తీసి వారిని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాడానికి ఏర్పాటైన ఫౌండేషన్ ల్యాబ్ సంస్థను హైదరాబాద్ గ్రోత్ కారిడార్ కార్యాలయంలో ఐటి పురపాలక పారిశ్రామిక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈదేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఉన్న విద్యా సంస్థలు యూనివర్సిటీలు, ఇంజనీరింగ్ కాలేజీలలో ఈ సంస్థ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని రాష్ట్రంలో యువతను సాఫ్ట్ వేర్ రంగంలో అనేక అవకాశాలు ఉన్నాయని రాష్ట్రంలో యువతను ఈ దిశగా ప్రోత్స హించడానికి ప్రభుత్వం ఇప్పటికీ హబ్ టి వర్క్స్ అగ్రి భబ్ వీ హబ్ వంటి వంటి అనేక వేదికలు ఏర్పాటు చేసందిన తెలిపారు. ఫౌండర్స్ ల్యాబ్ సంస్థ కాలేజి స్థాయి నుండి విద్యార్థులను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే విధంగా వారికి శిక్షణ అందించడం ఒక మంచి పరిణామంగా ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్‌కుమార్, ఐఏఎస్, ఎమ్మెల్యేలు నన్నపునేని నరేందర్, పైలెట్ రోహిత్‌రెడ్డి, సంస్త డైరెక్టర్ సత్యప్రసాద్, పెద్దపెల్లి పాల్గొన్నారు.

## రాయపర్తిలో ఎమ్మెల్యే చల్లాకు మహిళ నుండి కరెంట్ షాక్

**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో బుదవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నిరంతరాయంగా 24 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ప్రసంగిస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందని మహిళ నుండి కరెంట్ సక్రమంగా సరఫరా కావడం లేదని ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ మాట్లాడడంతో సమాశంలో పాల్గొన్న నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిదులు అవాక్కయ్యారు. అనంతరం ఆ మహిళను సముదాయించే ప్రయత్నం చేసినపపటికీ ఆ మహిళ అదే విదంగా ప్రశ్నించడంతో ఆ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతూ వైరల్‌గా మారింది. ఈ సందర్భంగా మహిళా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్‌రూంల్‌లు ఏవని ప్రశ్నించింది. మహిళ మాట్లాడుతుండగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి మహిళ నుండి షాక్ తగిలిందని పలువురు మాట్లాడుకోవడం ఆ సమావేశంలో కనిపించింది. దీనిపై పలువురి నుండి విమర్శలు వెల్లువెత్తున్నాయి.

## జలమయమైన కస్తూర్బా గాంధీ హాస్టల్



**ఎల్కతుర్తి జూలై19 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని కెజివిపి హస్టల్ పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు రావడంతో జలమయం అయిందని గ్రామస్తులు అధికారులు తెలిపారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ అనితాదేవి మాట్లాడుతూ కస్తూర్భా గాంధీ హస్టల్ పాఠశాల లోతట్టు ప్రాంతంలో ఉండడం వలన జలమయం అయ్యిందని ఈ విషయంపై సంబందిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, సెక్రెటరి తిరుపతి, వార్డ్ సభ్యులు వినయ్ గౌడ్, గాలి రెడ్డి, విక్రమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భాధ్యతలు స్వీరించిన నూతన ఎసిపిలు

**వరంగల్ క్రైం జూలై19 ప్రభాతవార్త:**
వరంగల్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో నూతనంగా భాధ్యతలు స్వీరించిన ఎసిపిలు బుధవారం వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి రంగనాథ్‌ను కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు అందజేశారు. నూతనంగా భాధ్యతలు చేపట్టిని వారిలో కాజీపేట ఎసిపిగా పి.డెవిడ్ రాజ్, పరకాల ఎసిపిగా కె.కిశోర్, మామునూర్ ఎసిపిగా పి.సతీష్ బాబులు నియమితులు అయ్యారు. ఈ సంధర్భంగా పోలీస్ కమీషనర్ ముగ్గురు ఎసిపిలకు శుభాకాంక్షలు తెలియజేసి రానున్న ఎన్నికల్లో సమర్దవంతంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఠాణాకు వచ్చే బాధితులకు సమన్యాయం చేయడంలో పారదర్శకంగా వ్యవహరించాలని నూతన ఎసిపిలకు సూచించారు.



జనగామ వార్త



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా




**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 19 (ప్రభాతవార్త) :** విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డీటీడబ్ల్యువోపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం మాట్లాడుతూ మండలకేంద్రంలోని వలుసంక్షేమ వసతి గృహాల్లో మండల ఎస్ఎఫఐ మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా బృందం సందర్శించడం జరిగిందన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో పేరుకపోయిన సమస్యలు పరిష్కారం చూపాలని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత దృష్టికి తీసుకెళ్తే పరిష్కారం చూపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. మండలపరిధిలోని అన్ని వసతి గృహాలలో పరిశుభ్రత లేదని బాత్‌రూంలు సరిగా లేక విద్యార్థులు మలవిసర్జనకోసం బయట పొదల్లోకి పోతున్నారని, పొదల్లో విషసర్పాలు కరిస్తే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ముఖ్యంగా విద్యార్థినులు ఉంటున్న అన్ని సంక్షేమ వసతిగృహాల్లో రాత్రిపూట వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఐటీడీఏ పీవో అలాగే జిల్లా కలెక్టర్ సందర్శన చేస్తే వసతి గృహాల్లో ఉన్నటువంటి అనేక సమస్యలు వెలుగులోకి వసానతయని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ఒక్క జిల్లా అధికారి సంక్షేమ వసతి గృహాల్లో పర్యటన చేసి చర్యలు తీసుకున్న పరిస్థితి లేదని మండిపడ్డారు. పై అధికారులు వెంటనే స్పందించి జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలతపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో డీఏవోకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లవకుమార్, యాకన్న, మండల నాయకులు వికాస్, వెంకన్న, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగామ ఆర్డీవోగా మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జనగామ జిల్లా ఆర్డీవోగా మురళీకృష్ణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతిపై ఇక్కడకు వచ్చిన ఆయన గతంలో సంగారెడ్డి జిల్లా కర్దల తహసీల్దార్‌గా పనిచేశారు. ఈసందర్భంగా మురళీకృష్ణ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు ప్రఫుల్‌దేశాయ్, రోహిత్‌సింగ్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకే అందించారు.

## జైన నందన్ పుట్టినరోజు సందర్భంగా నోట్‌బుక్స్ పంపిణీ

**జనగామ టౌన్, జూలై 19 (ప్రభాతవార్త) :** లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ ఆధ్వర్యంలో జైన రమేష్ కుమారుడు జైన నందన్ జన్మదినం సందర్భంగా బుధవారం నిరుపేద విద్యార్థులకు స్కూల్ ఫీజు, నోట్‌బుక్స్, స్టేషనరీ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ జనగామ లయన్స్‌క్లబ్ ఆఫ్ సూర్య, లయన్స్‌క్లబ్ ఆఫ్ శ్రీసాయి, లయన్స్‌క్లబ్ ఆఫ్ బి.బాయ్స్, లయన్స్‌క్లబ్ మిలీనియం, క్లబ్‌సభ్యులు జైన రమేష్; రీజియన్ చైర్మన్ రాజశేఖర్‌రెడ్డి, రాపాక విజయ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు మాచర్ల భిక్షపతి, రవినాయక్, లగిశెట్టి కిషోర్, నల్ల యాదగిరి, అంబటి రాజయ్య పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**రఘునాథపల్లి, జూలై 19 (ప్రభాతవార్త) :** ప్రయాణీకులు ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకుల సౌకర్యార్థంకోసం ఏర్పాటు చేసిన బోరు మోటారును డిపో మేనేజర్ జ్యోత్స్న సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షులు పోకల శివకుమార్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు వద్దు.. ప్రభుత్వ వాహనమే ముద్దు అని అన్నారు. ప్రయాణీకులు ప్రైవేటు వాహనాల్లో ప్రయాణం చేస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితమని అందుకే ప్రతీ ప్రయాణీకుడు ఆర్టీసీ బస్సులోనే ప్రయాణించి గమ్యం చేరాలని సూచించారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు బస్టాండ్ ఆవరణలో నీటిసౌకర్యం ఏర్పాటు చేశామని మున్ముందు మరిన్ని సదుపాయాలను కల్పిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ శివకుమార్, ఆర్టీసీ సిబ్బంది కుర్ర సురేందర్, చీమలపాటి శ్రీనివాస్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బూత్‌లెవల్ అధికారులకు శిక్షణ..

**లింగాలఘణపురం, జూలై 19 (ప్రభాతవార్త) :**



లింగాల ఘణపురం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం లింగాలఘణపురం మండలం పరిధిలో ఉండే 38మంది బూత్‌లెవల్ అధికారులకు ఓటర్ల జాబితా తయారు చేయడానికి కావాల్సిన శిక్షణ కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్యంగా స్థానిక ఎమ్మార్వో వినయలత, బూత్‌లెవల్ సూపర్‌వైజర్లు పాల్గొనగా, బూత్‌లెవల్ అధికారులకు శిక్షణ ఇవ్వడానికి జిల్లా కలెక్టర్ (ఎఎల్‌ఎంటి) అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్‌గా నిమ్మ జయపాల్‌రెడ్డి, ఏళ్ల నరేందర్‌లను నియమించి శిక్షణ ఇప్పించడం జరిగిందని తెలిపారు.

## కాంగ్రెస్ విధానంపై గ్రామాల్లోని రైతుల్లో చర్చజరగాలి

**-ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**

**చిల్పూర్, జూలై 19 (ప్రభాతవార్త) :**



రైతన్నలకు మూడుగంటల విద్యుత్‌చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుచర్చ జరగాలని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. మండలంలోని లింగంపల్లి గ్రామంలోని రైతువేదికనందు నిర్వహించిన రైతుసమావేశంలో జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాటాల్లఆరు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సమావేశంలో మూడుగంటల కరెంటువద్దు నేడు కేసీఆర్ ఇస్తున్న 24గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్‌నే కొనసాగించాలని రైతులతో తీర్మానం చేయించి ఆమోదించారు. రైతన్నలకు మూడుగంటల విద్యుత్ చాలన్న కాంగ్రెస్ విధానంపై రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలో రైతుల్లో చర్చజరగాలని, ఇదే అంశాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని, కాంగ్రెస్ కరెంటు కుట్రలపై ప్రతీ గ్రామంలో చర్చ జరగాలన్నారు. కాంగ్రెస్‌పార్టీకి కరెంట్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రేవంత్‌రెడ్డితో సహ బేషరతుగా రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత, దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, నియోజకవర్గ నాయకులు ఆకులకుమార్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కంకటి రవీందర్, జనగాం యాదగిరి, భూక్యరమేష్‌నాయక్, రంజిత్‌రెడ్డి, రమేష్‌నాయక్, రాజన్‌బాబు, రంగుహరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీకెమెరాల ఏర్పాటుకు చుక్కా రామయ్య ఫౌండేషన్ విరాళం

**పాలకుర్తి, జూలై 19 (ప్రభాతవార్త) :** మండలంలోని గూడూరు గ్రామంలో సీసీకెమెరాల ఏర్పాటుకు డా.చుక్కారామయ్య ఫౌండేషన్ విరాళంగా రూ.1.50లక్షలు గ్రామసర్పంచ్ కొమురయ్యకు బుధవారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన అన్నారు. సీసీకెమెరాల ఏర్పాటుకు 1.50లక్షలు ఫౌండేషన్ వారు అందించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు మాచర్ల పుల్లయ్య, సభ్యులు రాములు, సోమయ్య, రామస్వామి, అనుముల మహేందర్, ప్రేమ్‌కుమార్, బెల్లి సంపత్, కొండపర్తి విష్ణు, పులి కొమురెల్లి, పంచాయతీ కార్యదర్శి లింగయ్య, మాచర్ల రాధిక, అనిల్‌కుమార్, సోమనాథం పాల్గొన్నారు.

## 14వ రోజుకు చేరుకున్న జీపీ కార్మికుల సమ్మె

**స్టేషన్‌ఘన్‌పూర్, జూలై 19 (ప్రభాతవార్త) :**



రాష్ట్ర గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జీపీ కార్మికులు వర్షం పడుతున్న లెక్కచేయకుండా తమ న్యాయమైన డిమాండ్లు తీర్చాలంటూ సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమకు కనీస వేతనం 19వేలు అమలు చేయాలని కోరారు. మల్టీపర్పస్ విధానం రద్దుచేయాలని, పీఎఫ్ ఈఎస్ఐ అమలు చేయాలన్నారు. ప్రమాద బీమా పదిలక్షలు ప్రకటిస్తూ తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. సమ్మెలో జిల్లా గౌరవ అధ్యక్షులు గూడూరు భాస్కర్, మండల జేఏసీ అధ్యక్షులు కందాలోజు రాజు, కార్యదర్శి రావుల జగన్నాథం, కొడెపాక శ్రీనివాస్, బోసు రాజేంద్రప్రసాద్, చంద్రమౌళి, కుంభంరాజు, వినయ్, మల్లేశ్, లక్ష్మీ పాల్గొన్నారు.

## జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెను ఉధృతం చేస్తాం

**పాలకుర్తి, జూలై 19 (ప్రభాతవార్త) :** జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించకఉంటే సమ్మెను ఉధృతం చేస్తామని సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకురాలు అనంతోజు రక్షిత అన్నారు. బుధవారం మండలకేంద్రంలో జీపీ కార్మికుల సమ్మెకు మద్దతు సీఐటీయు ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మల్టీపర్పస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని, కనీస వేతనం 26వేలు నిర్ణయించి ఇవ్వాలన్నారు. కార్మికుల వేతనాలకు ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్ల పరిష్కారం కోసం జేఏసీ నేతలను చర్చలకు పిలవాలని కోరారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సుమ సత్యం, బాబు, కె.రమేష్, మహేష్, బాబు పాల్గొన్నారు.



# పండ్ల తోటల పెంపకం వైపు రైతులు మొగ్గుచూపాలి

**- జిల్లా కలెక్టర్**

**సిహెచ్.శివలింగయ్య**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జిల్లాలో పండ్ల తోటల పెంపకం సాగులో రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమం ఉపాధిహామీ, హార్టికల్చర్, వ్యవసాయ శాఖ అధికారులతో బుధవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పండ్ల తోటల పెంపకం సాగులో రైతులకు అధిక లాభాలు ఉన్నాయని వారికి పండ్ల తోటల పెంపకం సాగులో రాయితీలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 12మండలాల్లో స్థానిక భూముల స్థితిగతులను బట్టి పండ్ల తోటలు మామిడి, సపోట, నిమ్మ, బత్తాయి, దానిమ్మ, సీతాఫలం, మునగ, అల్లనేరేడు, డ్రాగన్‌ఫ్రూట్స్ తదితర 13రకాల పండ్ల మొక్కల తోటలను పెంచేందుకు ప్రభుత్వం వివిధ కేటగిరిల్లో రాయితీలను కల్పించడం జరుగుతుందని, ఉపాధిహామీ సిబ్బంది ఫిట్టింగ్ ప్లాంటింగ్ తదితర సౌకర్యాలు కల్పిస్తారన్నారు. రైతులు ఈ సౌకర్యాలను వినియోగించుకుని అధిక లాభాలను ఆర్జించాలని రైతులకు క్షేత్రస్థాయిలో పూర్తి అవగాహన కల్పించే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. జిల్లాలోని ఆసక్తిగల రైతులు ఉపాధిహామీ పథకం ఏపీవోలను సంప్రదించాలని ఆయన సూచించారు. సమావేశంలో డీఆర్‌డీవో పీడీ రాంరెడ్డి, డీఏవో వినోద్‌కుమార్, డీహెచ్‌వో కెఆర్.లత, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బంది, ఉద్యానవనశాఖ, వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారు.

## పాలకుర్తి వార్త

## రాష్టంలో నిరంతర ఉచిత విద్యుత్

రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త : రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో రోజు నిరంతరంగా ఉచిత విద్యుత్ ఇస్తుండగా పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మాత్రం మూడుగంటలే ఇస్తున్నారని చెప్పడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని కోమల్ల రైతువేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 60ఏళ్ల కాంగ్రెస్ హయంలో రైతులు పట్టించుకోవడం లేదని మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉచిత విద్యుత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఎమ్మెల్యే రాజయ్య మండిపడ్డారు. రైతుల సంక్షేమం కోసమే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శవంతంగా నిలిచారన్నారు. రైతులకు రైతుబీమా ఎరువుల సబ్సిడీ పంటనష్టం పరిహారం రైతులు పండించిన పంటకు మద్దతు రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చిన ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి అందుతున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్, జడ్పీటీసీ బొల్లం అజయ్, కోమల గ్రామసర్పంచ్ బొల్లపల్లి మంజుల మధుసూదన్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, చీమలపాటి రవీందరన్, మడ్లపల్లి సునీత, రమ్య,తిప్పారపు మమత, అశోక్, బాలరాజు పాల్గొన్నారు.

## అర్హులందరిని ఓటర్లుగా చేర్పించాలి

**- తహసీల్దార్ గంగా భవాని**



బచ్చన్నపేట, జూలై 19 ప్రభాతవార్త : గ్రామాల్లోని 18ఏళ్లు నిండి అర్హులైన వారందరిని ఓటరు జాబితాలో చేర్పించాలని తహసీల్దార్ గంగా భవాని సూచించారు. బుధవారం స్థానిక రైతువేదికలో నిర్వహించిన బీఎల్‌వోల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అన్ని గ్రామాల్లో అర్హులైన వారందరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. పేర్లు తప్పు ఒప్పులున్నా సవరణ చేయాలన్నారు. అదేవిధంగా ఇంటినెంబర్ తదితర వాటిని సవరించాలన్నారు. ఓటరు జాబితాలో మరణించిన వారి పేర్లు తొలగించాలన్నారు. ఫారం-7 పూర్తిచేసిన తరువాతనే తొలగింపులు చేపట్టాలన్నారు. ప్రతీ గ్రామంలో వెయ్యి మంది ఓటర్లకు గాను 70శాతం మంది ఉండేలా చూడాలన్నారు. ఎలక్షన్ కమిషన్ ఏడాదిలో నాలుగుసార్లు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం కల్పిస్తుందని వెల్లడించారు. అనంతరం శిక్షకులు ఎలికట్టె యాదగిరి, శ్యాంమోహన్‌లు బీఎల్‌వోలకు శిక్షణ ఇచ్చారు. ప్రజలకు సైతం ఓటుహక్కు దానివల్ల కలిగే ప్రయోజనంపై మరింత అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ భగత్‌రెడ్డి, ఇంద్రయ్య, ఆయా గ్రామాల బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి

**-పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేళ శివప్రశాంత్ డిమాండ్**

చర్ల ప్రభాతవార్త

చర్ల మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పీడీఎస్‌యు జనరల్ బాడీ సమావేశం జరిగింది. సమావేశంలో పీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి మునిగేళ శివప్రశాంత్ పాల్గొని, మాట్లాడుతూ.. డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, ఏజెన్సీలో ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసుకుని చర్ల నుండి భద్రాచలం వెళ్లి చదువుకోవాలంటే అనేక ఇబ్బందులు పడతున్నారని, చర్ల మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేద విద్యార్థులకు విద్యను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధకిఆరంలో రాకముందు కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభిస్తామని అనేక సందర్భాల్లో చెప్పారు. ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 9 సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని అమలుకి నోచుకోలేదు విద్యారంగాన్ని బీఆర్ఎస్ గవర్నమెంట్ పట్టించుకోకుండా ఇష్టరాజ్యంగా చేస్తుందని, ప్రభుత్వ జూనియర్ కలాశాలలో మధ్యాహ్నం భోజనం పథకాన్ని అమలు చేయాలని అధికారులున్ని, ప్రభుత్వాన్ని డిమాండ్ హెచ్చరించడం జరిగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకై ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకానికై పోరాడుదాం, సమస్య పరిష్కారం చేయకపోతే విద్యార్థుల ఐక్యం చేసి పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, ప్రదీప్, శ్రీకాంత్, ప్రవళిక, రమేషన తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన మాజీ ఎంపీటీసీ కుటుంబానికి కడియం పరామర్శ



రఘునాథపల్లి, జూలై 19 ప్రభాతవార్త : మండలంలోని వెల్ది గ్రామానికిచెందిన మాజీ ఎంపీటీసీ చెంచు మల్లారెడ్డి మృతిచెందగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరి పరామర్శించారు. బుధవారం మల్లారెడ్డి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా నాయకులు మారజోడు రాంబాబు, జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ చెంచు రమేష్, గ్రామ ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెండ్లి మల్లారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాసమల్లయ్య, పెద్దగోని రాజు, సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కడియం యువసేన, రాంబాబు, నాయకులు వడ్లకొండ శివప్రసాద్, పెండ్లి సత్తిరెడ్డి, భాస్కర్, యాదగిరి పాల్గొన్నారు.

## డీసీసీబీ మేనేజర్ శ్రీనివాస్ సేవలు మరువలేనివి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: బూర్గంపహాడ్ డిసిసిబీ మేనేజర్ కె.శ్రీనివాస్ రైతులకు ఎనలేని సేవలు చేసి సాధారణ బదిలీపై వేంసూరు మండలం డిసిసిబి మర్లపాడు బ్రాంచ్‌నకు వెళ్ళుతున్న సందర్భంగా పీఏసీఎస్ బూర్గంపహాడ్ కార్యాలయములో సన్మానం చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీసీసీబీ పాల్వంచ బ్రాంచ్ నుండి బదిలీపై బూర్గంపహాడ్ డీసీసీబీ బ్రాంచ్‌నకు వచ్చిన ఎస్.వసుమతి, పీఏసీఎస్ అధ్యక్షులు బిక్కసాని శ్రీనివాసరావు, సంఘ సీసీఓ బీవీ ప్రసాద్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీల కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**-ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్**

ఆళ్లపల్లి, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి అద్యక్షులు నరాటి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జేఏసీ కార్మికుల సమ్మె పిలుపులో భాగంగా ఆళ్ళపల్లి మండల కేంద్రంలో బుధవారం పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు మద్దతు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామపంచాయతీ కార్మికులకు పని ఎక్కువ జీతం తక్కువ ఇస్తున్నారని, వారికి పనికి తగ్గ వేతనం ఇవ్వాలని వారన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మరణించిన కార్మికులకు ఆ కుటంబానికి రూ.10లక్షలు ప్రభుత్వం చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేఏసీ జనరల్ సెక్రటరి మొహ్మద్ యూసఫ్, ఏఐటీయూసీ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ సలహాదారి జేఏసీ జిల్ల కమిటీ మెంబర్ కిషోర్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య, కో.ఆప్షన్ నెంబర్ మాజీ ఎంపీటీసీ కొమురం హనుమంతు, మండల పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

పాలకుర్తి, జూలై 19 ప్రభాతవార్త : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని యుఎస్‌పీసీ సంఘం నాయకులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్య, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు నిరసనగా యుఎస్‌పీసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని వివిధ పాఠశాలలు సందర్శించారు. ఈసందర్భంగా స్టీరింగ్ కమిటీ నాయకులు మాట్లాడుతూ సీపీఎస్ విధానంపై ప్రభుత్వం స్పష్టం చేయాలని, వెంటనే రద్దు చేయాలని, పీఆర్‌సీ కమిటీని నియామకం చేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్స్‌పై చొరవ తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన ఎన్ఈపీ 2020ని రద్దు చేయాలని, శాస్త్రీయ విద్యావిధానాన్ని అనుసరించాలని, ఇన్‌కంటాక్స్ పరిదిని పెంచాలని అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసరావు లక్ష్మయ్య, రాజు, పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఆగష్టు 5వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలకు ఆహ్వానం

**-9100678543సెల్‌కు వాట్సప్ ద్వారా వివరాలు పంపాలి -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా -ఇంటింటా ఇన్నోవేటర్ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగష్టు 5వరకు పంపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, డిపిఆర్ఓ శ్రీధర్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఈడిఎం శ్రీకాంత్‌లతో కలిసి ఇంటింటా ఇన్నోవేషన్ 2023సంవత్సరానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్, సృజనాత్మకతను ప్రోత్సహించడానికి తెలంగాణలోని మొత్తం 33జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నామని, ఈప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని తెలిపారు. ఈప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6వాఖ్యాలు, 2నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543కు వాట్సప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగషుటన 5అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో డిపిఆర్ఓ వంగరి శ్రీధర్, జిల్లా సైన్స్ అధికారి స్వామి, ఈడిఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాత ఫెన్షన్ సాధన సంకల్ప యాత్ర గోడ ప్రతుల ఆవిష్కరణ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు యండి దిల్షాద్, ఏ.శివకృష్ణ మాట్లాడుతూ..కలెక్టరేట్‌లో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ అధ్యక్షులు శామల్‌చే పాత ఫెన్షన్ సాధన సంకల్ప యాత్ర గోడప్రతులను ఆవిష్కరింపజేశారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..సిపిఎస్ రద్దు కోసం తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ జిల్లా అధ్యక్షుడు సామెల్ ఎల్లవేళలా సహకరిస్తారని, సంపూర్ణ మద్ధతు తెలియజేస్తూ తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగులందరూ జూన్ 22న భూపాలపల్లికి చేరుకుంటున్న పాత ఫెన్షన్ సాధన సంకల్ప యాత్రకు హాజరవుతారన్నారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ.. అసెంబ్లీ రద్దయ్యే లోపు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులను విస్మరించిన ప్రభుత్వాలు ఇంటిదారి పట్టాయని గతంలో రుజువయిందని అన్నారు. సిపిఎస్ ఉద్యోగిగా నియామకమవడం నీ చేతిలో లేదు,,కానీ పాత ఫెన్షన్ స్కీమ్‌లో పదవి విరమణ చెందడం చేతిలోనే ఉందని ఉద్యోగులకు ఉపాధ్యాయులకు గుర్తు చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ..ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ రద్దు కాదని, ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పాల్గొని మన బలాన్ని బలగాన్ని ద్రపర్శింపజేయాలన్నారు. సంయుక్త కార్యదర్శి భార్గవ్ మాట్లాడుతూ..సిపిఎస్‌ను రద్దు చేసే పార్టీకి మాఓటు ఉంటుందని ఉద్యోగ ఉపాధ్యాయుల ఓట్లు ఏపార్టీకి వేస్తారో ఆపార్టీయే అధికారంలోకి వస్తుందని, గత ఐదు రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికలలో రుజువైందన్నారు. ఈకార్యక్రమంలో ఎస్‌టియు హన్మకొండ జిల్లా అధ్యక్షులు రాంబాబు, టిఎస్‌సీపిఎస్‌సీ ఉపాధ్యక్షులు జిన్నారపు బుచ్చన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, చీఫ్ కో-ఆర్డినేటర్ లెక్కల వీరేశం, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది సురేష్, ప్రియాంక, మౌనిక, జోష్ణ, సువర్ణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పాలెంవాగు ప్రాజెక్ట్ కాలువకు గండి



వెంకటాపురం(నూగూరు), జూలై19,ప్రభాతవార్త:

మండల పరిధిలోని చిన్నగంగారం వద్ద పాలెంవాగు ప్రాజెక్ట్ ప్రధానకాలువకు గండిపడింది గత రెండురోజుల నుండి మండలవ్యాప్తంగా కురుస్తున్న వర్షంతో కాలువలలో వర్షపునీరు అధికంగా చేరడంతో వరదతాకిడికి కాలువకు గండి పడినట్లు స్దానికులు తెలిపారు,ప్రధానకాలువకు గండి పడడంతో వరదనీరు పంటపొలాల నుంచి ప్రవహించడంతో రైతులు అందోళన చెందుతున్నారు గతంలో కూడా ఇలానే పలుమార్లు గండి పడడంతో పంటపొలాల్లో ఇసుకమేటల్లా పోసింది అని కాలుకింద సిగు చేస్తున్న పంట సైతం దెబ్బతింది అని మళ్ళి ఇప్పుడు గండి పడటంతో రైతులు అందోళన చెందుతున్నారు కాలువకు త్వరితగతిన మరమత్తులు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి వారు డిమాండ్ చేస్తున్నారు.దీనిపై స్పందించిన అధికారులు గండిపడిన ప్రాంతాన్ని పరిశీలించాం అని ఇసుకబస్తాలతో అపేప్రయాత్నం చేసిన సఫలం కాలేదు అని వరద ఉధృతి అధికంగా ఉండడంతో సాద్యం కావడంలేదన్నారు ఇదే విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేశాం అన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకం కోసం దరఖాస్తుల ఆహ్వానం

**-ఈనెల 22వరకు దరఖాస్తు గడువు చివరి తేది**



భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త

భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళశాలలో తెలుగు, ఇంగ్లీషు, వాణిజ్య శాస్త్రము, రాజనీతి శాస్త్రము, కంప్యూటర్ సైన్స్ బోధించుటకు అర్హత, ఆసక్తి గత అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డా.శ్యాం ప్రసాద్ బుధవారం ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులలో పోస్ట్ గ్రాడ్యూయేషన్ కనీసం 55%(ఎస్సీ, ఎస్టీలకు 50%) మార్కులతో పూర్తి చేసి ఉండాలన్నారు. నెట్/సెట్/పిహెచ్‌డి అనుభవం గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు 22.07.2023శనివారం సాయంత్రం 4గంటల లోగా ప్రభుత్వ డిగ్రీ కళశాల యందు సంబంధిత ధృవీకరణ పత్రాలను(జిరాక్స్) జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్యాం ప్రసాద్ తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయిలో రాణించాలి..

మొగుళ్లపల్లి, జూలై 19, ప్రభాతవార్త



విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయిలో రాణించాలని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పొలినేని రాజేశ్వర రావు అన్నారు. బుధవారం మండలంలోని రంగాపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలని, భవిష్యత్‌లో ఉన్నత రంగాలలో స్థిరపడాలని విద్యార్థులకు సూచించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, లక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు, సదానందం, శర్మ, మార్కండేయ, మాధవి, అనిత, పద్మ, ఫౌండేషన్ సభ్యులు సుధాకర్ యాదవ్, శ్రీనివాస్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గోలీల ఆట ఆడుతూ ఆప్ నాయకుల నిరసన



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) ఆధ్వర్యంలో బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న భూపాలపల్లి బస్టాండ్ ప్రాంగణంలో గత 7సంవత్సరాల నుంచి ఫ్లోరింగ్ చేయించకపోవడం పట్ల నిరసిస్తూ బస్టాండ్ ప్రాంగణంలో గోలీలు ఆడుతూ నిరసన వ్యక్తం చేయడం జరిగిందని ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ నాగుల అరవింద్ అన్నారు. బస్టాండ్ ఆవరణలో ఫ్లోరింగ్ లేకపోవడంతో వర్షాకాలం బురదతో నిండుక పోతుందని, ఎండాకాలం దుబ్బతో నిండుకపోతుందని అన్నారు. దీని వల్ల గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు భూపాలపల్లి ఎమ్మెల్యే మాత్రం అభివృద్ధి చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. కానీ ఇంత పెద్ద సమస్య మాత్రం వారికి కనబడకపోవడం ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే. జిల్లా అధికారులు, డిపో అధికారులు స్పందించి బస్టాండ్ లోపల ఫ్లోరింగ్ చేయించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈనిరసన కార్యక్రమంలో యువన విభాగం జిల్లా ఇంచార్జ్ కొండ్ర సాయి తేజ, సోషల్ మీడియా ఇంచార్జ్ ఇ.సాయి, పట్టణ నాయకులు సతీష్, యాకుబ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఓగా రమాదేవి పదవి బాధ్యతల స్వీకరణ



ప్రభాతవార్త ప్రతినిధి – జయశంకర్ భూపాలపల్లి

ఇటీవల బదిలీలలో భాగంగా జయశంకర్ భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా నియమించబడిన నూతన ఆర్డీఓ రమాదేవి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.

# జోరువానలోనూ కొనసాగుతున్న రెడ్యా పర్యటన

-అడుగడుగునా నృత్యాలతో గిరిజనుల స్వాగతం-జోరువానలో నృత్యంతో గిరిజనులను ఉత్తేజపరిచిన ఎమ్మెల్యే

కురవి, జూలై19, ప్రభాతవార్త

గత కొన్నిరోజుల నుండి మండలంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్ జోరువానలోనూ తన పర్యటనను కొనసాగించారు. మండలంలోని రాజోలు, బలపాల, లింగ్యతండా, హట్యతండా, రేకులతండాలలో గిరిజనులతో జోరువానలో నృత్యాలు చేసి గిరిజనులను ఉత్తేజపరుస్తూ బుధవారం తన పర్యటను కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గిరిజనులు నృత్యాలతో స్వాగతం పలికి ఎమ్మెల్యేను ఆహ్వానించారు. కొన్నిచోట్ల చెదురు మదురు సంఘటనాలు మినహా రెడ్యానాయక్ పర్యటన కొనసాగింది. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి



తీసుకెళ్లేందుకు ప్రతి బిఆర్ఎస్‌కార్యకర్త కృషిచేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకోస్తే వాటి పరిష్కారానికి తాను కృషిచేస్తానన్నారు. కొంతమంది కావాలనే తన పర్యటనను అడ్డుకుంటున్నారని నేను కన్ను తెరిస్తే కాంగ్రెస్ నాయకులు ఆయా గ్రామాల్లో తిరుగలేరని రెడ్యానాయక్ వారిని హెచ్చరించారు. ఆయా గ్రామాల్లో రూ.30లక్షలతో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, బిటిరోడ్లకు రూ.1కోటి, రూ.16లక్షలతో బలపాలలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ప్రారంభోత్సవం, రూ.50లక్షలతో మన ఊరు మనబడి కార్యక్రమ పనులను ప్రారంభించామన్నారు. ఆయా తండాల్లో 250గృహాలను మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటికైనా ప్రజలు సంయమనం పాటించి ఎదుర్కొంటున్న సమస్యల్లో భాగంగా ఇళ్లు, పెన్షన్లు తదితర సంక్షేమ పథకాలు అందేవిధంగా చూస్తానని గ్రామీణ ప్రజలకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు పద్మావతిరవినాయక్, బజ్జూరి ఉమాపిచ్చిరెడ్డి, ఎంపిడివో సరస్వతి, తహశీల్దారు రఫియుద్దిన్, తొట లాలయ్య, ముండ్ల రమేష్, గార్లపాటి వెంకటరెడ్డి, సర్పంచ్‌లు షేక్ మస్తాన్, ముండ్ల ప్రమీల, గుగులోతు రాంలాల్‌నాయక్, చంద్యానాయక్ ఆయా గ్రామాల ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గోబ్యాక్ రెడ్యా.. మీ సేవలు మాకు చాలు..

## -ఎన్నికలు వస్తేనే మేం గుర్తొస్తున్నామా..!

కురవి, జూలై19, ప్రభాతవార్త

గత 8రోజుల నుండి మండలంలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఆయా గ్రామాలు, శివారు తండాల్లో పలుచోట్లో డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్‌కు నిరసన సెగలు వెల్లువెత్తుతున్నాయి. బుధవారం బలపాల గ్రామశివారు లింగ్యతండా(బి)లో రెడ్యానాయక్ పర్యటిస్తున్న నేపథ్యంలో ఆతండాకు చెందిన గిరిజనులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ గోబ్యాక్ రెడ్యా అంటూ నినాదాలు చేస్తూ అడ్డుకున్నారు. మా గ్రామాన్ని ఏం అభివృద్ధి చేశారని మా గ్రామంలో పర్యటిస్తున్నారని వారు రెడ్యానాయక్‌ను నిలదీశారు. తండాలో మంచినీటి సౌకర్యం, డబుల్‌బెడ్‌రూం ఇల్లు, పెన్షన్లు రాక



వికలాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారుల దృష్టికి తీసుకెళ్లిన మా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కుఉందని మా ఓట్లతో గెలిచిన మిమ్ముల్ని మా సమస్యను పరిష్కరించే హక్కు మీకు ఉందని అడిగే బాధ్యత మాకు ఉందన్నారు. మా గ్రామానికి వచ్చిన నియోజకవర్గ నాయకులైన మిమ్ముల్ని ప్రశ్నిస్తుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని వారు రెడ్యాను ప్రశ్నించారు. గత నాలుగు సంవత్సరాల నుండి గ్రామీణ ప్రజలు, గ్రామీణ సమస్యలు గుర్తుకు రాలేదాఅని, ఎలక్షన్లు సమీపిస్తున్న వేళ మా గ్రామాలు గుర్తుకొస్తున్నాయా అని వారు అన్నారు. ఇప్పటికైనా ఎవరు గెలిచినా మా సమస్యలను పరిష్కరించాలని అడిగే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని వాటిని తీర్చాల్సిన బాధ్యత నియోజకవర్గ ఎమ్మెల్యేగా రెడ్యానాయక్ సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని వారు అన్నారు. ఇప్పటికైనా గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, ప్రభుత్వ సంక్షేమపథకాలు రెడ్యానాయక్ అనుచరులకు కాకుండా సామాన్య ప్రజలకు అందేలా చూడాలన్నారు. మిమ్ముల్ని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టి వారిని ఇబ్బందులకు గురిచేయకుండా ఉంటే మేము ఎందుకు ప్రశ్నిస్తామని వారు అన్నారు.

# మానుకోట ప్రజలు వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్, జూలై19, ప్రభాతవార్త



గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్‌పార్టీ మాజీ కేంద్రమంత్రి పొరిక బలరాంనాయక్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ.. పాత ఇళ్లల్లో గాని, కూలడానికి వచ్చిన ఇళ్లల్లో ఉన్న ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరిదైనా ఇల్లు వర్షాల కారణంగా కూలడానికి ఉంటే వారికి వర్షాలు తగ్గేదాకా ఆశ్రయం ఇవ్వాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉంటూ చెరువుకట్ట వద్ద, లోతట్టు ప్రాంతాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. వర్షాలతో ఇబ్బందులు పడుతున్న వారికి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తోడుగా ఉండి వారిని ఆదుకోవాలన్నారు. అత్యవసరమైతే తప్పా ఇళ్లబయటకు రావొద్దని సూచించారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్‌లు ప్రారంభం

కురవి, జూలై19, ప్రభాతవార్త

ఓపెన్‌స్కూల్ సొసైటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండలకేంద్రంలోని వీరభద్రస్వామి జూనియర్ కళాశాల యందు పది, ఇంటర్ ఓపెన్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రాపర్తి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 10నుండి ఆగస్టు 10వరకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందని ఏదైనా కారణం చేత బడి మానేసిన వారు, రెగ్యులర్‌గా చదువుకొవడానికి వీలులేనివారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. పూర్తి వివరాలకు సెల్:9110799595, 9440115239నెంబర్లను సంప్రదించాలన్నారు.

# పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ నెహ్రుసెంటర్, జూలై19, ప్రభాతవార్త

తుఫాన్ ప్రభావం వలన వర్షాలు కురుస్తున్నందున అలాగే రాబోయే ఆరు రోజులలో తుఫాను ప్రభావం ఉన్నందున మానుకోట పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాల వలన ఇతర ఏమైనా సమస్యలుంటే కమీషనర్ 9849903608 నెంబర్‌కు తెలుపాలన్నారు. మీ పరిసర ప్రాంతాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు గాని, కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న ఇళ్లు ఉంటే టౌన్‌ప్లానింగ్ అధికారి సెల్:9676571874కు తెలుపాలన్నారు. విద్యుత్‌దీపాల అంతరాయం ఉన్నట్లైతే ఎలక్ట్రీషన్ టి.ఉపేందర్ సెల్:9441595260కు తెలుపాలన్నారు. నీటిసరఫరా సమస్య ఉంటే ఎఈ బి.సురేష్ 9849302581 నెంబర్‌కు, పారిశుధ్య సేవలో అంతరాయం ఉంటే శానిటరి ఇన్‌స్పెక్టర్ టి.రాజేష్ 9652408737, శ్రీహరి 9441454445, పురపాలక సంఘం కార్యాలయ హెల్ప్‌లైన్ నెంబర్: 8106542911 నెంబర్‌కు ఫోన్‌చేసి తెలుపాలన్నారు.

# రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలి

కురవి, జూలై19, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు క్లస్టర్ పరిధిలో అర్హులైన రైతులు రైతుభీమాకు దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి ఎం.రమేష్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకునేవారు పట్టదారు పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, ఎల్ఐసి నామినేషన్ ఫారాన్ని తీసుకరావాలన్నారు. గతసంవత్సరం పట్టాదారు పాసుపుస్తకం ఉండి అందుబాటులో లేకపోవడంతో మీ పట్టాదారు పాసుపుస్తకం సంబందిత మొబైల్‌ఫోన్‌లకు వాట్సప్ చేయడం జరిగిందని అలాంటి తప్పనిసరిగా రైతువేదికను సందర్శించి జిరాక్స్‌లు సమర్పించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో సంబందిత వివరాలను అందుబాటులో ఉంచడం జరిగిందని ఏమైనా పొరపాట్లు ఉంటే నెల చివరివరకు సరిదిద్దుకోవాలన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎన్నికలు

మహబూబాబాద్ రూరల్, జూలై19, ప్రభాతవార్త



ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నతపాఠశాల మహబూబాబాద్ యందు విద్యార్థుల ఎన్నికలు ప్రజాస్వామ్యపద్ధతిలో ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోత్ కిషన్‌నాయక్ తెలిపారు. బుధవారం పాటశాలలో స్కూల్ కౌన్సిల్ పాఠశాల, వైస్‌కెప్టెన్, ఫుడ్‌లీడర్స్, గేమ్స్‌లీడర్, హెల్త్‌లీడర్స్, స్టడీలీడర్స్ వంటి పదవులు నిర్వహించడానికి విద్యార్థులకు ఎన్నికల ద్వారా బ్యాలెట్‌పత్రాలు, గుర్తులుకేటాయించి తరగతుల వారిగా ఎన్నికలు నిర్వహించామన్నారు. ఈ ఎన్నికలు వారిలో ద్వారా పోటీతత్వం పెంచి ఉన్నత శిఖరాలను అదిరోహించడానికి తోడ్పడుతాయన్నారు. కాగా ఎన్నికల్లో బి.సాయికుమార్, శేఖర్, రామ్‌చరణ్, కిషోర్, గణేష్‌లు గెలుపొందారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాందాస్, వెంకటయ్య, సమ్మయ్య, బొడ రవీందర్, వట్టం శంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి పిఆర్‌టియు సభ్యత్వ వారోత్సవాలు



మహబూబాబాద్ రూరల్, జూలై19, ప్రభాతవార్త

నేటి నుండి ఈ నెల 27వరకు పిఆర్‌టియు ఆధ్వర్యంలో సభ్యత్వ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పిర్‌టియు సంఘం జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. . ముందుగా 24వరకు జిల్లాపరిషత్, ప్రభుత్వ పాఠశాలల సభ్యత్వాలు పూర్తిచేయాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల కార్యవర్గ సభ్యులను సమన్వయం చేసుకొని సభ్యత్వాన్ని, క్రియాశీల సభ్యత్వాన్ని పూర్తిచేయాలన్నారు. వివిధ మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పెండింగ్ బిల్లులు వెంటనే పంపించే విధంగా రాష్ట్రశాఖకు తెలియజేయాలని, బదిలీల కేసును పరిష్కరించే విధంగా ప్రయత్నం చేసి పదోన్నతులు త్వరగా ఇప్పించాలని కోరారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం క్రియాశీల సభ్యత్వ పుస్తకాలు, శాశ్వత చందా పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్‌రెడ్డి, 18మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలి



మరిపెడ, జూలై19, ప్రభాతవార్త

కచ్చితమైన ఆధారాలు, సమాచారం ప్రకారం బిఎల్వోలు స్పష్టమైన ఓటరు జాబితా సిద్ధం చేయాలని తొర్రూరు ఆర్డివో రమేష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని ఆడిటోరియంలో స్థానిక తహశీల్దారు పిల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో మరిపెడ, చిన్నగూడూరు మండలంలోని ఓటరు జాబితా సవరణ, నమోదుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూపర్‌వైజర్లకు, బిఎల్వోలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. మృతిచెందిన వారి ఓటును మరణధృవీకరణ పత్రం ఆధారంగా తొలగించాలన్నారు. బిఎల్వోలు ఓటరుజాబితా నవీకరించడం, వారికి కేటాయించిన ప్రాంతానికి సంబందించిన వాస్తవ విషయాల ద్వారా కచ్చితమైన ఆధారాలు మాత్రమే క్షేత్రస్థాయి సమాచారం సేకరించి పొందుపర్చడంలో కీలకపాత్ర వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ, చిన్నగూడూరు మండలాల అధికారులు, సూపర్‌వైజర్లు, బిఎల్వోలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలి

**తొర్రూరు,జులై 19,ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఎన్నికల కోడ్ రాకముందే ఉపాధ్యాయ బదిలీలు,ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేయాలని ఎస్‌టియుటిఎస్ జిల్లా అధ్యయక్షుడు కె.సుధాకరచారి కోరారు.బుధవారం పట్టణంలోని ఉన్నత పాఠశాలలో ఎస్‌టియు కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ వస్తున్నందున దానికి ముందే పీఆర్సీ కమిటిని ఏర్పాటు చేసుకొని ఉపాధ్యాయ బదిలీలు పదోన్నతులు పూరి ్త చేయాలని,సిపిఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని




అమలు చేయాలని కోరారు.ప్రభుత్వం ఉపాధ్యాయులకు చెప్పిన హామిలను వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్‌టియుటిఎస్ ఉపాధ్యాక్షుడు చంద్రప్రకాశ్, ప్రధాన కార్యదర్శి యాకూబ్ రెడ్డి,చంద్రమౌళి, రమేష్,హరికృష్ణ చారి,శ్రీనివాస్,ప్రభాకర్ రావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**తొర్రూర,జులై 19,ప్రభాతవార్త**

గత 14 రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయితీ కార్మికులు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం స్థానిక అమర వీరుల స్థూపం వద్ద చేస్తున్న దీక్షశిభిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో 14 రోజుల నుండి పారశుద్ధ పనులు నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వర్షాకాలం ప్రారంభమవడంతో అంటు రోగాలు వచ్చే ప్రమాదం ఉందని దానిని దృష్టి లో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం జిపి కార్మికుల జేఏసీతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాణ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.దీక్షశిబిరాన్ని ఐఎఫ్‌టియు నాయకుడు యండి షరీఫ్ సందర్శించి తమ మద్ధతు తెలిపారు.శిబిరంలో కార్మికులు యాకయ్య, శ్రీను,లింయ్య, సోమ నర్సయ్య, లక్ష్మి,వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 56 భస్తాల నల్లబెల్లం పట్టివేత : ఎస్సై



**నెల్లికుదురు, జూలై 19, ప్రభాతవార్త**

ప్రభుత్వం నిషేదించిన నల్లబెల్లంను అక్రమంగా రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు 56 భస్తాల నల్లబెల్లంను పట్టుకున్నట్లు స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు.బుధవారం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ.. మహబూబాబాద్ మండల నివాసి సందీఫ్ నల్లబెల్లంతోపాటు పటికను టిఎస్24టి0490 బొల్లెరో వాహనంలో నిషేదిత నల్లబెల్లం,పటికను తరలిస్తున్నాడనే పక్కా సమాచారం మేరకు పట్టుకుని కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రైతు భరోసా యాత్రకు గుట్టయ్యగౌడ్ ఎంపిక



**నెల్లికుదురు, జూలై 19, ప్రభాతవార్త**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు సుంకట అన్వేష్‌రెడ్డి నేతృత్వంలో చేపడుతున్న బస్సుయాత్రకు ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి ఇద్దరు కాంగ్రెస్ నాయకులు ఎంపిక కాగ,మహబాద్ జిల్లా నుండి నెల్లికుదురు మండలవాసి కిసాన్‌సెల్ సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్ ఎంపికైనట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ..రైతు భరోసాయాత్ర అదిలాబాద్ నుండి ఇంద్రవెల్లి అమరవీరుల స్థూపానికి నివాళ్ళర్పించిన అనంతరం అదిలాబాద్ నుండి బస్సుయాత్ర ప్రారంభమైనట్లు తెలిపారు.దేశానికి అన్నంపెట్టె రైతన్నలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,రైతుల కోసం బస్సుయాత్రలో పాల్గొనటంలో అవకాశం రావడం పట్ల అనందాన్ని వ్యక్తం చేశారు.

## మహిళలు స్వయం సాధికారతను పెంపొందించుకోవాలి: ఎమ్మెల్యే



**నెక్కొండ, జులై 19, ప్రభాతవార్త**

మహిళలు స్వయం సాధికారతను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుదవారం నెక్కొండ మండల కేంద్రంలో 3500 మందికి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి మహిళా స్వయం సాధికారతను సాధించి తము ఆర్ధికంగా నిలదొక్కుకున్నప్పుడే ఆర్ధిక పురోగతిని సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఎంపిపి రమేష్, జడ్పిటిసి సరోజ హరికిషన్, ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటు సోమయ్య, ప్టటణ అధ్యక్షులు కొణిజేటి బిక్షపతి, తోట సాంబయ్య, పార్టీ శ్రేణులు క్లస్టర్ బాద్యులు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సంబంధితాధికారులు, మహిళా సమాఖ్య సంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా జిఎంఆర్‌ఎం ట్రస్ట్ సేవలు

**భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త**

పట్టణంలోని 100 పడకల ఆసుపత్రిలో పేదలకు నిత్యం జిఎంఆర్‌ఎం ట్రస్ట్ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ వెల్లడించారు. ఆసుపత్రిలోని రోగులతో పాటు బందువులకు ప్రతి రోజు అన్నదానం నిర్వహించటం జరుగుతుందన్నారు. జీఎంఆర్‌ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి గండ్ర గౌతమ్‌రెడ్డి ఆద్వర్యంలో పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఇప్పటికే గ్రూప్స్, ఇతర కాంపీటేషన్ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచిత భోజన సదూపాయం, కోచింగ్ నిర్వహిస్తుందన్నారు. ట్రస్ట్ ఆద్వర్యంలో ఇప్పటికే 20 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు రావటం జరిగిందని, మరి కొంత మంది క్వాలిఫై అయ్యారని వెల్లడించారు. ట్రస్ట్ ఆద్వర్యంలో వికలాంగులకు ఉచితంగా వీల్ చైర్స్ పంపిణీ చేయటం జరిగిందని, క్రీడాకారులను సైతం ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు.



## నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం



**నెల్లికుదురు, జూలై 19, ప్రభాతవార్త**

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన దినొత్సవంను పురష్కరించుకుని 1..19సంవత్సరాల పిల్లలకు నట్టల నివారణ మాత్రలు వేయనున్నట్లు స్థానిక డాక్టర్ వంశీ కృష్ణ తెలిపారు. ఈ మేరకు స్థానిక పిఎచ్‌సీలో పాఠశాల ఉపాద్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు,ఎఎన్‌ఎం, అశాలకు నట్టల నివారణ మాత్రలు వేయడంలో తీసుకొవాల్సిన జాగ్రత్తలపై అవగాహాణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ గుగులోతు రాము,ఐసిడిఎస్ సూఫర్‌వైజర్లు,వైద్య సిబ్బంది సిఎచ్ఓ శాంతమ్మ,పిఎచ ఎన్ మెరినా,ఎచ్ఈఓ కె వెంకటేశ్వర్లులతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర గుడిలో అన్నపూజ

జనగామ కల్చరల్, జూలై 19 ప్రభాతవార్త :

జనగామ పట్టణంలోని గుండ్లగడ్డ ఉమామహేశ్వర గుడిలో బుధవారం అన్నపూజ కార్యక్రమాన్ని అర్చకులు మిరియాల రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకులు రాజేష్ మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పంటనష్టం జరగకుండా, భూమి మీద నివసించే ప్రతీ ప్రాణికి ఆహారం కొదవ లేకుండా, వర్షం వల్ల సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆ పరమేశ్వరుడికి అన్నపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం స్వామివారికి ధూపం, దీపం, నైవేద్యం సమర్పించి ఆ ప్రసాదాన్ని భక్తులకు ఇవ్వడం జరిగిందన్నారు.

# భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తం

**గూడూరు, జూలై 19, ప్రభాతవార్త**

మూడు రోజుల పాటు తెలంగాణ రా ష్ట్ర వా ్యప్తంగా భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తమయ్యారు. వర్షాల వల్ల గ్రామాల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా అవసరమైన చర్యల దిశగా వెంటనే స్పందిస్తున్న క్రమంలో గూడూరు మండలంలో కూడా బుధవారం అధికారులు సహాయకచర్యలకు సిద్ధమయ్యారు. మండలంలో రెండు రోజులుగా వర్షం కురుస్తుండగా మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. మండలంలో 4 సెం.మీ. వర్షపాతం నమోదు కాగా చెరువులు, కుంటలు, వాగుల్లోకి స్వల్పంగా నీరు చేరింది. పట్టణ సమీపంలోని పాకాల వాగులో వరద ఉధృతి కూడా కొంతమేరకు పెరిగింది. తహసిల్దార్ అశోక్‌కుమార్‌తో పాటు ఎస్ఐ రాణాప్రతాప్‌లు బుధవారం ఉదయం పాకాల వాగు ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. ఏమాత్రం వరద ఉధృతి పెరిగి వంతెనపై నుండి పొంగిపొర్లే అవకాశం ఉంటే వెంటనే రహదారిని మూసి వేసేందుకు కూడా అవసరమైన ఏర్పాట్లు చేసారు. అదేవిధంగా గూడూరు-నర్సంపేట జాతీయ రహదారిపై భూపతిపేట సమీపంలో రోడ్డు గోతుల మయమై నీరు నిలిచిన చోట జెసిబి సహాయంతో నీటిని తొలిగించారు. అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ, ఊట్ల, నేలవంచ, తిమ్మాపురం, కొంగరగిద్ద శివార్లలోని వాగుల



ప్రవాహ ఉధృతిపై ఆరా తీసి ఆ ప్రాంత వాసులను అప్రమత్తం చేసారు. ఇదిలా ఉండగా గూడూరు పంచాయతి శివారులోని కేశ్యతండాలో వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోయి ఇళ్లల్లోకి వెళ్లే పరిస్థితి ఉండడంతో విశయం తెలుసుకున్న సర్పంచ్ రమేష్‌నాయక్ యుద్ధప్రాతిపదికన అక్కడి వార్డు సభ్యులతో కలిసి నీటిని తొలిగించే చర్యలు చేపట్టారు. జెసిబి సహాయంతో రోడ్డుకు ఒకవైపు కాలువలు కొట్టించి నీరు నిల్వ లేకుండా, ఇళ్లల్లోకి వెళ్లకుండా చర్యలు చేపట్టారు.




## సేవా పతకంకు ఎంపికైన ఎస్ఐకి సన్మానం



**కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకానికి ఎంపికైన కేసముద్రం పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కృష్ణమూర్తిని అంబేడ్కర్ యువజన సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు ఎస్ఐ కృష్ణమూర్తిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, అంబేడ్కర్ యువజన సంఘం నాయకులు మందుల కృష్ణమూర్తి, పొలెపాక నాగరాజు, బాదావత్ బాలు, మిట్టకదుపుల ఆనందంచ జలంధర్, గద్దల యాకస్వామి, యాకయ్య, బెల్లంపల్లి శ్రీనివాస్, సుధాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాట్లు వేస్తున్న కూలీలకు వాన కవర్లు



**గూడూరు, జూలై 19, ప్రభాతవార్త**

సామాజిక సేవ ధృక్పథంతో అప్పుడప్పుడు తన శక్తి మేరకు కొని ్న సేవా కార్యక్రమాలు చేసే మండలంలోని తేజావత్‌రాంసింగ్ తండాకు చెందిన బిజెవైఎం నాయకుడు భాస్కర్‌నాయక్ బుధవారంవినూత ్న రీతిలో మరో కార్యక్రమం చేపట్టాడు. వర్షంలో తడుస్తు నాట్లు వేస్తున్న కూలీలకు తన వంతు సాయంగా వానకవర్లు ఇచ్చి వారి అభినందనలు అందుకున్నాడు. వానాకాలం వరి సాగు ప్రారంభమైన క్రమంలో పలు చోట్ల వరి నాట్లకు శ్రీకారం చుట్టారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షంలోనే కూలీలు పొలాల్లో నాట్లు వేస్తున్నారు. ఈ క్రమంలో రాంసింగ్‌తండా శివారు సోమ్లాతండాలో వర్షంలో నాట్లు వేస్తున్న 20 మంది కూలీలకు అదేతండాకు చెందిన బిజెవైఎం జిల్లా నాయకుడు బానోతు భాస్కర్‌నాయక్ వాన కవర్లు కొని వారికి అందజేసాడు. కూలీలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## చరిత్ర విభాగం పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య కనకరత్నం

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 ప్రభాతవార్త :**

కేయూ చరిత్ర టూరిజం మేనేజ్‌మెంట్ నూతన పాఠ్యప్రణాళిక అధ్యక్షులుగా ఆచార్య కనకరత్నం ను నియమిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీచేశారు. నేడు ఆచార్య కనకరత్నం ప్రస్తుత అధ్యక్షులు ఆచార్య టి.మనోహర్‌నుంచి బాధ్యతలు స్వీకరించారు. పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య కనకరత్నంను అభినందించారు.

## పీహెచ్‌డీ ఇంటర్వ్యూ వాయిదా..

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల రెడ్ అలెర్ట్ ప్రకటించిన నేపథ్యంలో కేయూలో ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభం కానున్న పీహెచ్‌డీ కేటగిరి (రెండు) ప్రవేశాల ఇంటర్వ్యూలు నిరవధికంగా వాయిదా వేశారు. తిరిగి ఎప్పుడు నిర్వహించేది తరువాత తేదీలను ప్రకటిస్తామని రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం విశ్వవిద్యాలయ కమిటీ హాల్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య టి.రమేష్ అధ్యక్షతన నిర్వహించిన డీన్‌లు, విభాగాధిపతిలు, సీనియర్ అధ్యాపకులు, అడ్మిషన్‌ల డైరెక్టరేట్ సంచాలకులు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు, ఇతర అధికారులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. అభ్యర్థులు ఈవిషయాన్ని గమనించాలని, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్ చూడవచ్చు అని ఆచార్య శ్రీనివాసరావు వెల్లడించారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త**



మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బుధవారం పరామర్శించారు. బిచ్చునాయక్ తండాలో గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు బాషా ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయమందించారు. మండల కేంద్రానికి చెందిన వార్డు సభ్యురాలు లలిత తల్లి అందె వెంకటమ్మ బుధవారం మృతి చెందగా వారి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే వెంకటమ్మ మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయమందించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ కారుడు చిల్పూరు కరుణాకర్ ఇంటికి వెళ్లి వారి పరిస్థితి గురించి తెలుసుకొని వారికి డబుల్ బెడ్‌రూం ఇల్లు మంజూరు చేసారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు నజీరహ్మద్, శ్రీనివాస్, వీరు, వెంకన్న పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల డిగ్రీ సెమిస్టర్ ఫలితాలు వెల్లడి

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 19 ప్రభాతవార్త :**

హన్మకొండ సుబేదారిలోని కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని డిగ్రీ బీఏ, బీకాం, బీఎస్సీ రెండు, నాలుగు, ఆరు సెమిస్టర్ పరీక్షల ఫలితాలను బుధవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయంలో ప్రిన్సిపల్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేయూ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరీక్షలు నిర్వహించిన 28రోజులలోనే పరీక్షల ఫలితాలను వెల్లడి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షలలో రెండవ సెమిస్టర్ బిఏ విభాగంలో మొత్తం 411మంది పరీక్ష రాయగా 206మంది(50.12)శాతం ఉత్తీర్ణత సాధించారు. బీకాం విభాగంలో 243మంది పరీక్షరాయగా 131మంది(53.90శాతం) ఉత్తీర్ణత సాధించారు. బీఎస్సీ విభాగంలో మొత్తం 425మంది పరీక్ష రాయగా 194మంది (45.64)శాతం ఉత్తీర్ణత సాధించారు. బీఏ ఆనర్స్‌సోషియాలజి విభాగంలో మొత్తం 17మంది పరీక్ష రాయగా 8మంది (47.05శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం రెండవ సెమిస్టర్‌లో 1102మంది పరీక్ష రాయగా 539మంది(48.91)ఉత్తీర్ణత సాధించగా, నాల్గవ సెమిస్టర్ బీఏ విభాగంలో 322మంది పరీక్షరాయగా 161మంది(50శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు, బీకాం విభాగంలో 199మంది పరీక్షరాయగా 76మంది(38.19శాతం), బీఎస్సీ విభాగంలో 368మంది పరీక్ష రాయగా 170మంది (46.19)శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మొత్తం నాల్గవ సెమిస్టర్‌లో 889మంది పరీక్ష రాయగా 407మంది(45.78శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఆరవ సెమిస్టర్ బీఏ విభాగంలో 241మంది పరీక్ష రాయగా 197మంది(81.74శాతం), బీకాం విభాగంలో 147మంది పరీక్ష రాయగా 114మంది(77.55శాతం), బీఎస్సీ విభాగంలో 294మంది పరీక్ష రాయగా 235మంది (79.93 శాతం) ఉత్తీర్ణత సాధించారు. మొత్తం ఆరవ సెమిస్టర్‌లో 682మంది పరీక్ష రాయగా 546మంది (80.05శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులు రీవాల్యుయేషన్ కోసం జూలై 31వ తేదీ వరకు ఒక్కో సబ్జెక్టుకు రూ.275చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని, పూరినత వివరాలు ఆర్ట్స్ అండ్ సైన్స్‌కళాశాల వెబ్‌సైట్‌లో ఉన్నాయని, మొత్తానికి ఈ సెమిస్టర్‌లో అమ్మాయిలే ఎక్కువశాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ ఆచార్య ఐలయ్య తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్యహనుమంతు, సహాయక రిజిష్టర్ డాక్టర్ నరసింహారావు, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్‌రాజు, డాక్టర్ గిరిప్రసాద్, అన్నివిభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణ మందులు వేయించండి




**గూడూరు, జూలై 19, ప్రభాతవార్త**

మండలంలో ఈనెల 20న నేషనల్ డీవార్మింగ్ డేను విజయంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మండలంలోని అయోధ్యాపురం, తీగలవేణి వైద్యాధికారులు యమున, రాంబాబులు కోరారు. గూడూరులోని సిహెచ్‌సిలో ఎన్‌డిడి కార్యక్రమంపై బుధవారం వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, పంచాయతి కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో వారు పలు సూచనలు చేసారు. మండలంలోని అన్ని పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలో పిల్లలకు నులి పురుగు నివారణకు ఆల్బెండాజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలన్నారు. భోజనం తర్వాతనే ఈ మాత్రలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా కూడా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరు తమ చేతులను తరచుగా శుభ్రంగా కడుక్కోవాలన్నారు. నీరు, కలుషిత ఆహారం వల్ల, క్రిమికీటకాలు, దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగ్యు, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులు రాకుండా ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మురికి కాలువల్లో, నీటి గుంటల్లో నీరు నిల్వ లేకుండా శు భ్రంగా ఉంచుకోవాల న్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ రోజారాణి, సిడిపిఓ నిలోఫర్‌అజ్మీ, పాఠశాలల హెచ్‌ఎంలు, పంచాయతి కార ్యదర్శులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జలపాతం దూకుడు

**గూడూరు, జూలై 19, ప్రభాతవార్త**



రెండు రోజులుగా ఒక మోస్తరు నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో మండలంలోని సీతానాగారం శివారు అడవుల్లోని భీముని పాదం జలపాత ఉధృతి క్రమంగా పెరుగుతోంది. మెన్నటి వరకు సాధారణ స్థితిలో ఉన్న జలపాతం వర్షం కారణంగా తన దూకుడు పెంచింది. మొన్నటి ఆధివారం భీమునిపాదం అందాలు ఆస్వాదించేందుకు తరలివచ్చిన సందర్శకులు జలపాతం నీళ్ల ఎక్కువగా రాకపోవడంతో కొంత నిరుత్సాహానికి గురయ్యారు. కాగా రెండు రోజులుగా వర్షం కురుస్తుండడంతో బుధవారం జలపాతం వద్ద సందర్శకుల తాకిడి కనిపించింది. పచ్చని ప్రకృతి ఒడిలో జాలువారుతున్న జలపాతం అందాలను తిలకించిన సందర్శకులు జలపాతం కింద కేరింతలు కొడుతూ జలకాలాడారు.

## అభయహస్తం డబ్బులు చెల్లించాలి

**కేసముద్రం, జూలై 19, ప్రభాతవార్త**

మహిళ పొదుపు సంఘాల వారు అభయహస్తం పథకం కింద జమచేసిన డబ్బులను ప్రభుత్వం వెంటనే వారికి చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్ చేసారు. తాళ్లపూసపల్లి గ్రామంలోని గంగోత్రి గ్రామైక్య సంఘ భవనం వద్ద బుధవారం ఆయన మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభయహస్తం, ఆమ్ ఆద్మీ బీమా పథకాలను ఈ ప్రభుత్వంలో అమలు చేయడం లేదన్నారు. మహిళా సంఘాలకు ఎలాంటి బీమా సౌకర్యం లేక సంఘాలు డీఫాల్ట్ అయ్యే అవకాశాలున్నాయన్నారు. మ్యాచింగ్ గ్రాంటుగా అందించే రూ.10 వేలను కూడా ఇప్పుడు ఇవ్వడం లేదని, బ్యాంకు లింకేజీలు, స్త్రీ నిధి అప్పులకు పావలా వడ్డీలు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాళ్లపూసపెల్లిలోని గ్రామైక్య సంఘ భవనంలో మరుగుదొడ్లు, మంచినీటి సౌకర ్యం కల్పించాలనా ్నరు. విఓఎలకు కనీస వేతనాలు చెల్లించాలన్నారు.

# బీఆర్ఎస్ ఇచ్చే మూడుపంటలు కావాలా.. కాంగ్రెస్ ఇచ్చే మూడుగంటల కరెంట్ కావాలా..

## మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**కొడకండ్ల, జూలై 19 ప్రభాతవార్త :** మండలకేంద్రంలోని పద్మశాలి ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో ఉచిత విద్యుత్‌పై రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కేటీఆర్ పిలుపుమేరకు రైతుల సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్ ఇచ్చే మూడుపంటలు కావాలా కాంగ్రెస్ ఇచ్చే మూడుగంటల కరెంట్ కావాలని తేల్చుకోవాల్సింది రాష్ట్ర రైతాంగమేనని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ పాలన అంతా అంధకార బంధురం ఆగమ్యగోచరం. కాంగ్రెస్ పాలనలో రైతులే కాదు దేశం, రాష్ట్రమే సర్వనాశనం అయ్యింది. అభివృద్ధిలో వెనుకబడింది. నాడు రైతులు, కరెంటు పరిస్థితి అత్యంత దారుణంగా మారింది. ఒకవిజన్ లేకుండా సాగిన ఆ పాలన వల్లే ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. రైతులు తేల్చుకోవాల్సిన సమయం వచినచందని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ వల్లే రైతుల కళ్లలో ఆనందం వెల్లివిరుస్తుంన్నదని, దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమంకోసం అనేక పథకాల అమలు అవుతున్నాయని ఆయన అన్నారు. కేవలం మూడుగంటల కరెంట్ చాలని, రైతులను అవమాన పరిచిన రేవంత్‌రెడ్డిని, కాంగ్రెస్‌పార్టీని రైతులు నిలదీయాలన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను బొందపెట్టాలన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ వైస్‌చైర్మన్ కె.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ ధరావత్ జ్యోతి రవీంద్రనాయక్, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందే యాకన్న, మండలసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీచైర్మన్ పేరం రాము, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వి.రామచంద్రయ్య శర్మ, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్, మండలంలోని ప్రజాప్రతినిధులు, రైతుసమన్వయ సమితి నాయకులు పాల్గొన్నారు.






# రానున్న ఎన్నికలలో వోటింగ్ శాతం పెంచడానికి అన్నీ చర్యలు తీసుకోవాలి

## కలెక్టర్ సిక్తా పట్నాయక్

**ప్రభాతవార్త-హన్మకొండ:** జిల్లాలో రానున్న ఎన్నికలలో వోటింగ్ శాతం పెంచడానికి అన్నీ చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధికారులను కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.బుధవారం కలెక్టర్ జిల్లా స్థాయి మాస్టర్ శిక్షకులచే,నియోజకవర్గ స్థాయి మాస్టర్ శిక్షకులకు ఏర్పాటు చేసిన బూత్ స్థాయి అధికారులు,ఫోటో ఎలక్టోరల్ రోల్ స్పెషల్ సమ్మరి రివిజన్-2023పై శిక్షణ,అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్ధవంతమైన,స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేయాలని అన్నారు.గత ఎన్నికలలో తక్కుత శాతం వోటింగ్ నమోదు అయిన పోలింగ్ స్టేషన్‌ల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.వోటింగ్ పెంచేందుకు విస్తృత ప్రచారం చేయాలని అన్నారు.పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని,ఓటరన జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు.ప్రతిసారి చేసే సమ్మరి రివిజన్‌లో లోటుపాట్లు సరిదిద్దుకొని ఏ దశలోను తప్పిదాలకు తావులేకుండా ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా,లేదా చూసుకోవాలని తెలిపారు.పొలిటికల్ పార్టీ కార్యాలయాలకు 2 కి.మి దూరంలో,ఓటర్లకు సమీపంగా పోలింగ్ కేంద్రాలు ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు.చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ దృవీకరణ పత్రాన్ని పొంది,కుటుంబ సభ్యుల ద్వారా తొలగించాలన్నారు.అనాధలు,ఒంటరి, కూలీ కోసం ఊరురూ తిరిగే వారి వివరాలను కూడా సేకరించి వారి స్థిర చిరునామా ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని,పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో,వివరాలు సరిగా ఉండాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద వికలాంగులు,వృద్ధుల కొరకు ర్యాంపులతో పాటు ఇతర మౌళిక సదుపాయాలను ఖచ్చితంగా కల్పించాలని అన్నారు.ఈ సందర్భంగా ఎన్నికల ప్రక్రియ పై,బూత్ స్థాయి అధికారుల విధులు,బాధ్యతలు, ఫోటో ఎలక్టోరల్ రోల్స్ 2వ ఎస్ఎస్ఆర్-2023పై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో వాసు చంద్ర, సిపివో సత్యనారాయణ రెడ్డి, జిఎం ఇండస్ట్రీ హరి ప్రసాద్, ఎలక్షన్ సూపెరడెంట్ జ్యోతి, తహసీల్దార్లు రాజకుమార్, కిరణ్ కుమార్,ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ముంపుప్రాంతాలపై అలసత్వం వద్దు

### కలెక్టర్ ఇలా త్రిపాఠి

### అధికారులకు దిశానిర్దేశం

### గోదావరి,వాగుల ఉదృతి పరిశీలన

### పునరవాసకేంద్రాలు ఏర్పాటుకు అదేశం

**వెంకటాపురం(నూగూరు),ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరద ముంపు ప్రాంతాల్లో కలెక్టర్ ఇలా త్రిపాఠి భుధవారం నాడు పర్యటించారు.మంపుప్రాంతాలను ప్రభావితం చేసే వాగులైన టేకులబోరు వద్ద బల్లకట్టు,బోదాపురం వద్ద జిన్నెలవాగు,గోదావరి ప్రవహాన్ని అమె పరిశీలించారు ఈసందర్భంగా అమె అధికారులతో మాట్లాడుతూ ముంపు ప్రాంతాలపై అధికారులు అలసత్వం వహించద్దు అని అక్కడి నివసించే వారికి ఎప్పటికప్పుడు తగు సూచనలు చేస్తు వారిని అప్రమత్తం చేయలన్నారు.గత ఏడాది ముంపు సమయంలో అనుభవాలను దృష్టిలో ఉంచుకోని ప్రణాళికబద్దంగా పనిచేయలని చిన్న పోరపాటు దోర్లకుండా వ్యవరించలన్నారు.ముంపుప్రాంతాల ప్రజలకు నిత్యవసరాలు అందేలా చూడాలని ముంపుకు గురయ్యే గ్రామాలకు పునరవకేంద్రాలు ఏర్పాటు గురించి తెలుసుకోని పునరవస కేంద్రంగా ఎంచుకున్న ఆలుబాకలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలని పరిశీలించారు ఇంకా వర్షాలు ఇలానే కోనసాగితే ఎటువంటి పరిస్దితులకైన ఎదుర్కోనేందుకు అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలన్నారు ఈకార్యక్రమంలో జెడ్‌పిటిసి పాయం రమణ, సర్పంచ్ పూజారి ఆదిలక్ష్మీ,తాహశీల్దార్ అంటి నాగరాజు, ఎంపిడివో అడ్డూరి బాబు, ప్రత్యేకాధికారి అరవింద్‌రెడ్డి,సిఐ కాగితోజు శివప్రసాద్, ఎస్సై కోప్పుల తిరుపతిరావు, తదితరులు పాల్గోన్నారు





# వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మహబూబాబాద్, జూలై19, ప్రభాతవార్త**



జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరం ఉన్నచోట ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం క్యాంపు కార్యాలయం నుండి వివిధ మండలాల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి మండలకేంద్రంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల చెరువుల, కల్వర్టు డ్యాంలపై నీటి ప్రవాహాన్ని అడిగి తెలుసుకున్నారు. శిధిలావస్థ గృహాలలో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. ప్రజలు వర్షాభావ పరిస్థితులతో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సహాయక కేంద్రం నెంబర్ 7995074803ను సంప్రదించాలని కోరారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్‌లు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ఆర్డీఓగా రమాదేవి బాధ్యతల స్వీకరణ

**భూపాలపల్లి రూరల్, జూలై 19, ప్రభాతవార్త**



భూపాలపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారిగా రమాదేవి బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లాకేంద్రంలో ఆర్డీఓగా పనిచేస్తున్న ఆమె బదిలీపై భూపాలపల్లికి వచ్చారు. ఈమేరకు బుధవారం బాధ్యతలు స్వీకరించిన ఆమెకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా గతంలో ఇక్కడ ఆర్డీఓగా పని చేసిన శ్రీనివాస్ పరకాల ఆర్డీఓగా బదిలీ అయిన విషయం విధితమే.

# కాటారం ఎస్ఐగా మ్యాక అభినవ్

**కాటారం, జూలై 19, ప్రభాతవార్త**



కాటారం ఎస్ఐగా మ్యాక అభినవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఇది వరకు కాటారంలో పని చేసిన చంద్రగిరి శ్రీనివాస్, తమాష రెడ్డి భూపాలపల్లికి బదిలీ అయ్యారు. గణపురం ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న మ్యాక అభినవ్‌ను కాటారం ఎస్ఐగా బదిలీ కాగా నేడు బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

# పోలీసులపై ప్రజలకు నమ్మకం కలుగాలి

**మరిపెడ, జూలై19, ప్రభాతవార్త**

పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా విధులు నిర్వర్తించాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ పోలీస్‌సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని సిఐ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను, హాజరు పట్టికను క్షుణ్ణంగా పరిశీలించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న పోలీస్‌స్టేషన్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో శాంతిభద్రతలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా ప్రతిష్టాత్మకంగా విధులు నిర్వహించాలని సూచనలు చేశారు. ప్రతిరోజు పోలీస్‌స్టేషన్‌ను శుభ్రంగా ఉంచాలని, స్టేషన్‌లో వర్టికల్స్ నిర్వహణ, హెచ్ఆర్ఎంఎస్ ఆన్‌లైన్ వినియోగించు విధానం, ఆన్‌లైన్ కేసుల వివరాలు నమోదు చేయు విషయాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి పిటిషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోకార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి రఘు, మరిపెడ సిఐ ఎల్.రాజు, ఎస్సై పవన్, ఝాన్సీ, సీరోలు ఎస్సై రమాదేవి, చిన్నగూడూరు ఎస్సై సంతోష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

